RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 75 బుధవారం 29 - 10 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్లు



బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్

రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారన్న అర్వింద్

కవిత చేపట్టిన 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు వెళ్తుందని వ్యాఖ్య

ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామాను ఆమోదించాలని డిమాండ్

ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- మిగతా 2 లో

## బడా సిని నిర్మాతలకు
# సీఎం రేవంత్ రెడ్డి బిగ్ షాక్

- సిని కార్మికుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- చిత్ర పరిశ్రమలో కళాకారులు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వారి సేవల్ని కొనియాడారు
- చిత్ర పరిశ్రమ వారి సమస్యలు తెలుసుకునేందుకే మిత్రుడు దిల్ రాజుకు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించినట్లు
- మూవీ ఇండస్ట్రీకి కార్మికులకు సీఎం రేవంత్ శుభవార్త
- కార్మిక సంక్షేమ నిధికి రూ.10 కోట్లు ఫండ్ ఇస్తామని హామీ



సీఎం రేవంత్ రెడ్డి సినీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో సినికార్మిలకు తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. తెలుగు సినీ పరిశ్రమను హైదరాబాద్ కు తరలించేందుకు ఆనాటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి తీవ్రంగా కృషి చేశారని గుర్తు చేశారు. అన్న ఎన్టీఆర్, నాగేశ్వర్ రావు, కృష్ణ లాంటి వాళ్లను సంప్రదించి హైదరాబాద్ కు తరలి రావడానికి ప్రోత్సహించారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆనాడు డాక్టర్ ప్రభాకర్ రెడ్డి గారు సినీ కార్మికుల కోసం మణికొండలో తన 10 ఎకరాల సొంత స్థలాన్ని ఇచ్చారని తెలిపారు.

- మిగతా 2 లో

## హైదరాబాద్‌లో కబ్జా నుంచి 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా



ప్రజావాణిలో ఫిర్యాదుల ఆధారంగా ఆక్రమణల తొలగింపు

సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన

హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కును కాపాడిన హైడ్రా

చందానగర్ సర్కిల్ పరిధిలో 700 గజాల స్థలానికి ఫెన్సింగ్

హైదరాబాద్ నగరంలో హైడ్రా పలు ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించింది. ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల మేరకు, సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలిన అనంతరం హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ మండలం, కర్మన్‌ఘాట్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కును కబ్జా చేశారంటూ స్థానిక అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. లే అవుట్‌లో పార్కు స్థలంగా చూపించి, ఆ తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారిణ జరిపి ఆక్రమణలను తొలగించారు. చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఆక్రమణకు గురికాకుండా కాపాడినట్లు తెలియజేస్తూ

- మిగతా 2 లో

## ఢిల్లీలో కురవనున్న కృత్రిమ వర్షం!



ఢిల్లీలో పెరిగిన వాయు కాలుష్యం

కాలుష్యాన్ని కట్టడి చేసేందుకు వర్షం కురిపించేందుకు ఢిల్లీ ప్రభుత్వం కసరత్తు

క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను పూర్తి చేసిన ఢిల్లీ ప్రభుత్వం

దేశ రాజధాని ఢిల్లీలో కృత్రిమ వర్షం కురిపించేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఢిల్లీలో తీవ్రస్థాయిలో వాయు కాలుష్యం నమోదవుతున్న నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టారు. మంగళవారం ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 306గా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు వెల్లడించింది. ఇది తీవ్రమైన కాలుష్యంగా పరిగణించబడుతోంది. ఈ నేపథ్యంలో కాలుష్యాన్ని నియంత్రించేందుకు స్థానికంగా కృత్రిమ వర్షం కురిపించేందుకు ఢిల్లీ ప్రభుత్వం కసరత్తు

- మిగతా 2 లో

## తెలంగాణ పోలీసు శాఖలో నలుగురు అధికారులకు ఐపీఎస్ హోదా




కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా హోదా కల్పిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం

జాబితాలో సమయ్ జాన్‌రావు, శ్రీనివాస్, గుణశేఖర్, సునీత

అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం

తెలంగాణ పోలీసు శాఖలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రానికి చెందిన నలుగురు నాన్-కేడర్ సీనియర్ పోలీసు అధికారులకు కన్ఫర్డ్ ఐపీఎస్ హోదా కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చందన్ కుమార్ అధికారికంగా ఆదేశాలు విడుదల చేశారు. పదోన్నతి పొందిన అధికారుల జాబితాలో

- మిగతా 2 లో

## మొంథా తుపానుపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ఆదేశాలు



దక్షిణ మధ్య, ఈస్ట్ కోస్ట్ రైల్వే జీఎంలతో అశ్వినీ వైష్ణవ్ వీడియో కాన్ఫరెన్స్

తెలుగు రాష్ట్రాలు, ఒడిశాలో డివిజనల్ వార్ రూమ్‌ల ఏర్పాటుకు ఆదేశం

విజయవాడ, విశాఖ, గుంటూరు డివిజన్లలో సిబ్బందిని సిద్ధం చేయాలని సూచన

'మొంథా' తీవ్ర తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో భారత రైల్వే శాఖ అప్రమత్తమైంది. తక్షణ చర్యలు చేపట్టేందుకు వీలుగా తెలుగు రాష్ట్రాలు, ఒడిశాలో డివిజనల్ వార్ రూమ్‌లను

- మిగతా 2 లో

## ఇది సిటీ కాదు గ్యాస్ ఛాంబర్

ప్రపంచంలో అత్యంత కాలుష్యభరిత నగరం ఇదే!

ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా పాకిస్థాన్‌లోని లాహోర్

నగరంలో 329గా నమోదైన ప్రమాదకర ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్

కాలుష్య నగరాల జాబితాలో మూడో స్థానంలో కరాచీ

పంజాబ్ ప్రావిన్స్ వ్యాప్తంగా నెలకొన్న ప్రజారోగ్య సంక్షోభం

తీవ్ర ఆరోగ్య సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్న నిపుణులు

ఇళ్లకే పరిమితం కావాలని ప్రజలకు అధికారుల సూచన



పాకిస్థాన్‌లోని లాహోర్ నగరం మరోసారి వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మంగళవారం దట్టమైన పొగమంచు (స్మాగ్) నగరాన్ని కమ్మేయడంతో, ప్రపంచంలోనే

- మిగతా 2 లో

## తుపాను బాధితులకు సాయం చేయండి



కాంగ్రెస్ శ్రేణులకు షర్మిల దిశానిర్దేశం

మొంథా తుపానుపై షర్మిల స్పందన

సహాయక చర్యల్లో పాల్గొనాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు

రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అండగా నిలవాలని సూచన

మొంథా తుఫాను సృష్టిస్తున్న విపత్కర పరిస్థితుల్లో ప్రభావిత ప్రాంత ప్రజలకు అండగా నిలవాలని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని, ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తుపాను ప్రభావంతో ప్రజలు ఎదుర్కొంటున్న

- మిగతా 2 లో

## తరుముకొస్తున్న
# 'మొంథా' తీవ్ర తుపాను

- పవన్ కల్యాణ్ తో కలిసి సీఎం చంద్రబాబు సమీక్ష
- ప్రభావిత ప్రాంతాల్లో నిరంతర పర్యవేక్షణకు అధికారులకు ఆదేశాలు
- నేటి అర్ధరాత్రి కాకినాడ సమీపంలో తుపాను తీరం దాటే అవకాశం
- డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని సూచన
- ఇప్పటికే 43 వేల హెక్టార్లలో పంట నీట మునిగినట్లు అంచనా
- రహదారులకు అడ్డంకులు లేకుండా చూడాలని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశం



బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తీవ్ర తుపాను కోస్తాంధ్ర తీరంవైపు దూసుకొస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించింది. తుపాను ప్రభావిత ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులను, అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా వాగులు ఆకస్మికంగా పొంగిపొర్లే ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి డిప్యూటీ

- మిగతా 2 లో

## జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు సమీక్ష



సరిదిద్దాలని నిర్ణయం

గత ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చనున్న కూటమి సర్కారు

జిల్లాల పునర్విభజనపై కసరత్తు

గత ప్రభుత్వ విభజన అశాస్త్రీయంగా జరిగిందన్న ముఖ్యమంత్రి

జిల్లాల విభజనను సరిదిద్దాల్సిన అవసరం ఉందని స్పష్టం

ఇప్పటికే ప్రజాసంఘాల నుంచి వినతులు స్వీకరించిన ఉప సంఘం

సరిహద్దుల మార్పుపై త్వరలో నిర్ణయం వెలువడే అవకాశం

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా ఉందని భావిస్తున్న ముఖ్యమంత్రి

- మిగతా 2 లో

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
బుధవారం 29 - 10 - 2025

# సంపాదకీయం

## జపాన్‌కు మహిళా సారథ్యం



వరస కుంభకోణాలూ, పడిపోతున్న రేటింగ్‌లతో నలుగురు ప్రధానులు వచ్చినంత వేగంగానూ నిష్క్రమించిన జపాన్‌లో తొలిసారి మహిళా నాయకురాలు సనే తకాయిచిని మంగళవారం ఆ దేశ పార్లమెంటు ప్రధానిగా ఎన్నుకున్నది. సంప్రదాయ, జాతీయవాద లిబరల్ డెమాక్రటిక్ పార్టీ (ఎల్‌డీపీ)కి చెందిన తకాయిచి రాజకీయాల్లోనూ, ప్రభుత్వంలోనూ మహిళల ప్రాతినిధ్యం పెరగాలని వాదిస్తారు. కానీ విశ్వాసాల రీత్యా ఆమె ఫక్తు సంప్రదాయవాది. అదే ఆమెకు కలిసొచ్చింది. మొన్న జూలైలో ఎగువసభకు జరిగిన ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలవటానికి సంప్రదాయ ఓటర్లు అతి మితవాద పక్షం సన్సిటో పార్టీవైపు మొగ్గటం వల్లేనని ఎల్‌డీపీ లెక్కేసింది.అంతక్రితం నామమాత్రంగావుండే ఆ పార్టీ ఆ ఎన్నికల్లో 15 స్థానాలు గెల్చుకుంది. ఈ పరిస్థితుల్లో తకాయిచి వైపు పార్టీ మొగ్గుచూపింది. అందుకే ఈ నెల మొదట్లో పార్టీలో ఆమె నలుగురు పురుష అభ్యర్థులను అధిగమించి ప్రధాని పదవికి ఎంపిక కాగలిగారు. అన్ని దేశాల్లోనూ అతి మితవాద పక్షాలకు స్ఫూర్తినిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జపాన్‌లోనూ తన ప్రభావం చూపారు. సన్సిటో ఎదుగుదల ఆయన పుణ్యమే! 'మేక్ జపాన్ గ్రేట్ అగైన్' నినాదాన్ని సన్సిటో వల్లించటం యాదృచ్ఛికం కాదు. ఇవన్నీ పైపై కారణాలు. కానీ ఇందులో ఎల్‌డీపీ స్వయంకృతమే అధికం. గత ఏడు దశాబ్దాల్లో దేశాన్ని అత్యధిక కాలం పాలించింది ఆ పార్టీయే. అందువల్ల చాలా సమస్యలకు మూలం అక్కడేవుంది. 2023లో బద్దలైన అక్రమ నిధుల వ్యవహారంలో ఎల్‌డీపీ తీవ్రంగా దెబ్బతింది. ఈ వ్యవహారంలో నాటి ప్రధాని కిషిదా నలుగురు మంత్రులకు ఉద్వాసన పలకవలసి వచ్చింది. పర్యవసానంగా ఆ మరుసటి ఏడాది ఎన్నికల్లో తొలిసారి అత్తెసరు మెజారిటీ వచ్చింది. అటుతర్వాత కూడా వరస ఎదురుదెబ్బలు తప్పటం లేదు. దానికితోడు ఏళ్లు గడుస్తున్నకొద్దీ రుణభారం పెరుగుతూపోతోంది. ఆహారపదార్థాల ధరలు ఆకాశాన్నంటాయి. సరుకుల కొరత జనాన్ని పీడిస్తోంది.వీటన్నిటి వల్లా మార్కెట్లు దెబ్బతిన్నాయి. ఇక ట్రంప్ సుంకాల బెదిరింపులు సరేసరి. వీటిని సరిచేసే మార్గం తోచక, జనంలో నానాటికీ పెరుగుతున్న అసంతృప్తిని నివారించలేక చివరకు తకాయిచి ఎంపికే సరైందని పార్టీ నాయకులు భావించారు. అతి మితవాద పక్షం బలం పుంజుకుంటుంటే, తాము సైతం అదే పరిభాషలో మాట్లాడి జనాన్ని బోల్తా కొట్టించవచ్చని ఇతర పార్టీలు చాలా దేశాల్లో భ్రమపడుతున్నాయి. మితవాద భాష అలవాటు చేసుకున్న ఎల్‌డీపీ ఆ తరహా భ్రమల్లోనే ఉన్నట్టు కనబడుతోంది.తకాయిచి వల్ల తాత్కాలికంగా మార్కెట్లు కోలుకున్న మాట వాస్తవమే అయినా వివిధ అంశాలపై ఆమె వైఖరి పార్టీ కొంప ముంచుతుందని వాదిస్తున్నవారూ లేకపోలేదు. కావటానికి దేశ తొలి మహిళా ప్రధానేగానీ ఆమె నుంచి మహిళలు పెద్దగా ఆశించటానికేం లేదు. పితృస్వామ్య భావనలు బలంగా వేళ్లూనుకున్న సమాజంలో ఆమె తీరు ఈ తరం మహిళలకు మింగుడుపడటం లేదు. రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం పెరిగితే చాలా... సమాజంలో వారికి గౌరవప్రదమైన స్థానం కోసం ఏమీ చేయలేరా అని కొందరు ప్రశ్నించటం అందుకే!పెళ్లయినంత మాత్రాన కన్నవారింటి పేరును మహిళలు ఎందుకు వదులుకోవాలని వాదించే వారితో ఆమె ఏకీభవించరు. పెళ్లయ్యాక ఏ మహిళైనా 'ఆడ' పిల్లేనని తకాయిచి అంటారు. కుటుంబ వారసత్వం మగవాళ్లకు దక్కటం న్యాయమేనని వాదిస్తారు. స్వలింగ సంపర్కుల వివాహాలకు బద్ధ వ్యతిరేకి. అలాగే వలసలపైనా నిప్పులు కక్కుతారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు అవసరమని మాత్రం ఆమె డిమాండ్ చేస్తూ వచ్చారు. కానీ వచ్చే 2028 ఎన్నికలనాటికి ఎల్‌డీపీని తకాయిచి గట్టెక్కించటం మాట అటుంచి ఇప్పుడున్న అత్తెసరు మెజారిటీతో సుస్థిర పాలన అందించగలరా అన్న సంశయం అందరినీ పీడిస్తోంది. దిగువసభలో కావలసిన మెజారిటీ కన్నా కేవలం నాలుగు ఓట్లు మాత్రమే అధికంగా సాధించిన తకాయిచికి విపక్షంలో ఉన్న అనైక్యత తోడ్పడింది. కానీ ఉభయసభల్లో తగిన మెజారిటీ కొరవడినందున ఏ చట్టం చేయాలన్నా, ఏ నిర్ణయం తీసుకోవాలన్నా విపక్షాలను అర్థించకతప్పదు. కనుక ప్రభుత్వాధినేతగా తకాయిచి బలహీనురాలు. అందువల్ల తాను ఎంతగానో అభిమానించే బ్రిటన్ మాజీ ప్రధాని మార్గరెట్ థాచర్‌ను అనుకరించాలని తకాయిచి ప్రయత్నించకూడదు. అలా చేస్తే మొదటికే మోసం వస్తుంది!

## తుపాను బాధితులకు సాయం చేయండి

**మొదటిపేజీ తరువాయి** – ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని షర్మిల సూచించారు. "ప్రజలను సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు తరలించే విషయంలో మన నాయకులు ముందుండాలి. ప్రాణనష్టం జరగకుండా చూడటం మనందరి బాధ్యత" అని ఆమె పేర్కొన్నారు. ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడమే మన కర్తవ్యమని తెలిపారు.మరోవైపు, మొంథా తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాల కారణంగా జనజీవనం స్తంభించిపోయింది. రహదారులు చెరువులను తలపిస్తుండగా, అనేక లోతట్టు ప్రాంతాలు, కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. దీంతో అధికార యంత్రాంగం సహాయక చర్యలను ముమ్మరం చేసింది. ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## ఇది సిటీ కాదు గ్యాస్ ఛాంబర్



**మొదటిపేజీ తరువాయి** – అత్యంత కాలుష్య నగరంగా నిలిచింది. స్విస్ ఎయిర్ క్వాలిటీ మానిటర్ 'ఐక్యూఎయిర్' ప్రకారం, మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో లాహోర్ వాయు నాణ్యత సూచీ (ఏక్యూఐ) 329గా నమోదైంది.అంతకుముందు ఉదయం లాహోర్ ఏక్యూఐ 424 వద్ద ఉందని, ఆరోగ్యానికి అత్యంత హానికరమైన పీఎం 2.5 కణాల స్థాయి 287గా నమోదైందని పాకిస్థాన్ పత్రిక 'ది న్యూస్ ఇంటర్నేషనల్' నివేదించింది. లాహోర్‌తో పాటు, కరాచీ నగరం కూడా ప్రపంచంలోని అత్యంత కాలుష్య నగరాల జాబితాలో మూడో స్థానంలో నిలిచింది. ఇక్కడ ఏక్యూఐ 174గా రికార్డయింది.ఈ స్థాయిలో కాలుష్యానికి ఎక్కువసేపు గురికావడం వల్ల గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, స్ట్రోక్, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. పాకిస్థాన్‌కు చెందిన 'డాన్' పత్రిక కథనం ప్రకారం, అల్లామా ఇక్బాల్ టౌన్‌లోని సిటీ స్కూల్ వద్ద ఏక్యూఐ 505గా నమోదయింది. ఇది అత్యవసర ఆరోగ్య హెచ్చరిక స్థాయికి సమానం. ఫౌజీ ఫర్టిలైజర్ పాకిస్థాన్ పరిశ్రమ వద్ద ఏక్యూఐ 525గా రికార్డవగా, ఈ ప్రాంతాల్లోని లక్షలాది మంది ప్రాణాంతకమైన గాలిని పీలుస్తున్నారని స్పష్టమవుతోంది.ఈ స్మాగ్ ఎమర్జెన్సీతో పంజాబ్ ప్రావిన్స్‌ను అప్రమత్తం చేశారు. ఫైసలాబాద్, ముల్తాన్ నగరాల్లో ఏక్యూఐ వరుసగా 439, 438గా నమోదైంది. దీంతో పంజాబ్‌లో ప్రజారోగ్య సంక్షోభం నెలకొంది. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు బయటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రతి ఏటా పొగమంచు, వాహన, పారిశ్రామిక కాలుష్యం, వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం వల్ల లాహోర్‌లో ఈ విపత్తు పునరావృతమవుతోంది.

# తరుముకొస్తున్న 'మొంథా' తీవ్ర తుపాను

**మొదటిపేజీ తరువాయి** – సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి మొంథా తుపాను ప్రభావం, ప్రభుత్వ సన్నద్ధతపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

**తీరం దాటే ప్రాంతంపై ప్రత్యేక దృష్టి**

ప్రస్తుతం మొంథా తుపాను అత్యంత వేగంగా తీరానికి సమీపిస్తోందని, ఈ అర్ధరాత్రికి కాకినాడకు దక్షిణంగా తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే కాకినాడ, మచిలీపట్నం, విశాఖపట్నం సహా పలు తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తున్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన చంద్రబాబు, తుపాను తీరం దాటే అవకాశం ఉన్న కాకినాడ పరిసర ప్రాంతాలకు తక్షణమే మరిన్ని ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను తరలించాలని ఆదేశించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా యంత్రసామాగ్రి, కమ్యూనికేషన్ పరికరాలు, అత్యవసర బృందాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గడచిన అనుభవాలను, ముఖ్యంగా హుద్‌హుద్ తుపాను సృష్టించిన విధ్వంసాన్ని గుర్తుచేసుకుంటూ, అప్పటి స్ఫూర్తితో కేవలం నాలుగు రోజుల్లోనే ప్రజలను గట్టెక్కించామని, అదే పట్టుదలతో ఇప్పుడు పనిచేయాలని పిలుపునిచ్చారు.

**క్షేత్రస్థాయిలో పక్కా సమాచారం ఉండాలి**

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఎంత విస్తీర్ణంలో నీరు నిలిచింది, ఏయే వాగులు పొంగే ప్రమాదం ఉందో కచ్చితమైన



అంచనాలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా క్షేత్రస్థాయి నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సోమవారం నుంచి భారీ వర్షాలు నమోదవుతున్నందున ఎర్రకాలువకు ఎగువ నుంచి ఆకస్మిక వరద ప్రవాహం వచ్చే ప్రమాదం ఉందని, ఆ ప్రాంతంలో అధికార యంత్రాంగం పూర్తి సన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

**డ్రోన్లతో పర్యవేక్షణ, తక్షణ పునరుద్ధరణ**

తుపాను ప్రభావంతో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 43 వేల హెక్టార్లలో పంట నీట మునిగిందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా కోనసీమ, ప్రకాశం, నంద్యాల, కడప, తూర్పుగోదావరి జిల్లాల్లో పంట నష్టం ఎక్కువగా ఉందని వివరించారు. ఈ సందర్భంగా పంట నష్టం వివరాలను రైతులు నేరుగా ప్రభుత్వానికి పంపేలా వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్‌లో మార్పులు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్ల ద్వారా ముంపు ప్రాంతాలను, గాలుల కారణంగా కూలిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలు, టవర్లను గుర్తించి తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తుపాను ప్రభావిత జిల్లాల్లోని 1.92 కోట్ల మందికి మొబైల్ ఫోన్ల ద్వారా హెచ్చరిక సందేశాలు పంపామని, 2,703 జనరేటర్లను సిద్ధం చేశామని అధికారులు తెలిపారు. అత్యవసర కమ్యూనికేషన్ కోసం పోలీస్ శాఖ 81 టవర్లతో వైర్‌లెస్ వ్యవస్థను ఏర్పాటు చేసిందని వివరించారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. తుపాను కారణంగా రోడ్లపై చెట్లు, స్తంభాలు కూలిపోయి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.మరోవైపు... అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో తాను ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని, యంత్రాంగమంతా క్షేత్రస్థాయిలో ఉందని మంత్రి నారా లోకేశ్ సీఎంకు తెలిపారు.రాయలసీమలో ప్రస్తుతం వర్షాలు లేనందున కృష్ణా నది ప్రవాహాలను అక్కడి చెరువులకు మళ్లించి, ఒక్క టీఎంసీ నీటిని కూడా వృథా చేయవద్దని జలవనరుల శాఖ అధికారులకు చంద్రబాబు సూచించారు. ఈ సమీక్షలో మంత్రులు అనిత, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు సమీక్ష

**మొదటిపేజీ తరువాయి** – చంద్రబాబు, దానిని సరిదిద్దే చర్యలకు ఉపక్రమించారు. ఈ అంశంపై మంగళవారం ఆయన మంత్రివర్గ ఉప సంఘంతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కీలక సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు, జిల్లాల పునర్విభజనపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు హాజరయ్యారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి ఈ భేటీలో పాల్గొన్నారు.గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన అశాస్త్రీయ పద్ధతిలో జరిగిందని, దానివల్ల పరిపాలనాపరమైన ఇబ్బందులతో పాటు ప్రజలు కూడా అసౌకర్యానికి గురవుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ విభజనను తక్షణమే సరిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశంపై మంత్రివర్గ ఉప సంఘం పలుమార్లు సమావేశమైంది. జిల్లాల సరిహద్దుల మార్పులకు సంబంధించి వివిధ వర్గాలు, ప్రజాసంఘాల నుంచి వచ్చిన వినతులను, అభ్యంతరాలను స్వీకరించి నివేదిక సిద్ధం చేస్తోంది.ఈ సమావేశంలో ఉప సంఘం ఇప్పటివరకు జరిపిన కసరత్తును ముఖ్యమంత్రికి వివరించినట్లు సమాచారం. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ, శాస్త్రీయంగా, పరిపాలనకు సౌలభ్యంగా ఉండేలా కొత్త సరిహద్దులను నిర్ణయించాలని సీఎం సూచించినట్లు తెలుస్తోంది. ఉప సంఘం నివేదిక ఆధారంగా ప్రభుత్వం త్వరలోనే జిల్లాల పునర్విభజనపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## తెలంగాణ పోలీసు శాఖలో నలుగురు అధికారులకు ఐపీఎస్ హోదా




**మొదటిపేజీ తరువాయి** – సీహెచ్. సమయ్ జాన్‌రావు, ఎస్. శ్రీనివాస్, కె. గుణశేఖర్, డి. సునీత ఉన్నారు. వీరంతా ప్రస్తుతం వివిధ విభాగాల్లో ఎస్పీ హోదాలో సేవలు అందిస్తున్నారు. తాజా ఉత్తర్వులతో వీరికి ఇండియన్ పోలీస్ సర్వీస్ (ఐపీఎస్) కేడర్‌కు ప్రమోషన్ లభించినట్లయింది.ఈ నెల 24న యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆధ్వర్యంలో సెలెక్ట్ కమిటీ సమావేశం జరిగింది. 1955లోని రెగ్యులేషన్ 7, సబ్-రెగ్యులేషన్ (3) నిబంధనల ప్రకారం ఈ కమిటీ చేసిన సిఫార్సుల ఆధారంగానే కేంద్ర హోంశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ పదోన్నతులతో రాష్ట్ర పోలీసు శాఖలో అధికారుల బాధ్యతలు మరింత పెరగనున్నాయి. సీనియర్ అధికారులకు ఐపీఎస్ హోదా లభించడంపై శాఖలో హర్షం వ్యక్తమవుతోంది.

## హైదరాబాద్‌లో కబ్జా నుంచి 1.27 ఎకరాల స్థలాన్ని కాపాడిన హైడ్రా

**మొదటిపేజీ తరువాయి** – హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. అదేవిధంగా, శేరిలింగంపల్లి జోన్, చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్ నగర్ పేరుతో 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ లే అవుట్ వేసింది. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాల కోసం కేటాయించారు. పేద ప్రజల కోసం ఉద్దేశించిన లే అవుట్‌లో కొందరు బడాబాబులు ఆక్రమణలకు పాల్పడ్డారు. ప్రజావసరాల కోసం కేటాయించిన స్థలాన్ని ప్లాటుగా మార్చారు. ఈ ఆక్రమణకు గురైన స్థలాన్ని పరిరక్షించాలని కోరుతూ అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా, హైడ్రా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.

## మొంథా తుపానుపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ఆదేశాలు



**మొదటిపేజీ తరువాయి** – ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఉన్నతాధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలైన దక్షిణ మధ్య రైల్వే, ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రైల్వే శాఖ సర్వసన్నద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రత్యేకించి విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం డివిజన్ల పరిధిలో అవసరమైన యంత్రాలు, సామగ్రితో పాటు సిబ్బందిని తక్షణమే అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. తుపాను వల్ల ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి తీసుకుంటున్న చర్యలపై అధికారుల నుంచి నివేదిక కోరారు.తుపాను పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తితే తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. తుపాను కారణంగా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించాలని కూడా ఆయన పేర్కొన్నారు.

## ఢిల్లీలో కురవనున్న కృత్రిమ వర్షం!

**మొదటిపేజీ తరువాయి** – చేస్తోంది.ఇందులో భాగంగా క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఐఐటీ కాన్పూర్ నుంచి బయలుదేరిన ఎయిర్ క్రాఫ్ట్ సిల్వర్ అయోడైడ్, పొటాషియం అయోడైడ్ లాంటి రసాయన ఉత్ప్రేరకాలను వివిధ ప్రాంతాల్లోని మేఘాలపై చల్లి క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను పూర్తి చేసింది. ఫలితంగా మరికొన్ని గంటల్లో ఢిల్లీలో వర్షం కురిసే అవకాశం ఉంది.ఐదు క్లౌడ్ సీడింగ్ ట్రయల్స్ నిర్వహించడానికి ఢిల్లీ ప్రభుత్వం సెప్టెంబర్ 25న ఐఐటీ కాన్పూర్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం అక్టోబర్ 1 నుంచి నవంబర్ 30 మధ్య ఎప్పుడైనా ట్రయల్స్ నిర్వహించడానికి పౌర విమానయాన శాఖ డైరెక్టరేట్ జనరల్ అనుమతి ఇచ్చింది. ఈ ప్రక్రియను నిర్వహించడానికి అవసరమైన రూ. 3.21 కోట్ల బడ్జెట్‌ను ఢిల్లీ మంత్రివర్గం మే నెలలో ఆమోదించింది. అయితే ప్రతికూల వాతావరణం, రుతుపవన పరిస్థితుల కారణంగా ఈ ప్రక్రియ పలుమార్లు వాయిదాపడింది.

# బడా నిర్మాతలకు సీఎం రేవంత్ రెడ్డి బిగ్ షాక్

**మొదటిపేజీ తరువాయి** – సినీ కార్మికుల కోసం చిత్రపురి కాలనీ ఏర్పాటుకు ఎంతో కృషి చేశారన్నారు. చిత్ర పరిశ్రమలో కళాకారులు ఎంతో కష్టపడి పనిచేస్తున్నారని వారి సేవల్ని కొనియాడారు. రాత్రి పగలు తేడా లేకుండా పనిచేస్తున్న మీ శ్రమ, కష్టం నాకు తెలుసన్నారు. మీ సమస్యలు తెలుసుకునేందుకే మిత్రుడు దిల్ రాజుకు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించినట్లు సీఎం రేవంత్ పేర్కొన్నారు. ప్రభుత్వానికి సినీ పరిశ్రమకు మధ్య వారధిగా ఉంటారని దిల్ రాజుకు ఆ బాధ్యతలు అప్పగించామన్నారు. మరోవైపు.. నిలిపివేసిన నంది అవార్డుల స్థానంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ అవార్డులను అందిస్తున్నామన్నారు. తెలుగు సినిమాను ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లడం వెనుక సినీ కార్మికుల కష్టం ఎప్పటికి మరువలేదన్నారు. హైదరాబాద్ నగరం ప్రపంచ సినీ పరిశ్రమకు వేదిక కావాలన్నదే మా కోరిక అంటూ స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ 2047 ప్రణాళికతో మా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు.ఐటీ, ఫార్మా లాగే సినీ పరిశ్రమకు మా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందన్నారు. తెలంగాణరైజింగ్ 2047 ప్రణాళికలో ఫిల్మ్ ఇండస్ట్రీకి ప్రత్యేక చాప్టర్ ఉంటుందన్నారు. మీరంతా అండగా ఉంటే.. హాలీవుడ్ ని ఇక్కడికి



తీసుకొచ్చే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా నగర్ లో ఒక మంచి స్థలాన్ని చూడాలని... నర్సరీ నుంచి 12 గా తరగతి వరకు కార్పొరేట్ స్థాయిలో స్కూల్ నిర్మించి మీ పిల్లలకు చదువు చెప్పించే బాధ్యత నేను తీసుకుంటానంటూ సినికార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి హామీఇచ్చారు. అదే విధంగా.. మీ ఆరోగ్య సమస్యలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తామన్నారు.సినీ కార్మికుల సంక్షేమానికి ఒక వెల్ఫేర్ ఫండ్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ సంక్షేమ నిధికి రూ.10 కోట్లు ఫండ్ అందిస్తామన్నారు. అదే విధంగా ఇక నుంచి నిర్మాతలు.. సినిమా నుంచి వచ్చే ఆదాయంలో కార్మికులకు 20 శాతం వాటా ఇవ్వాలన్నారు. భవిష్యత్ లో ఎంత పెద్దవారైనా అదనంగా టికెట్ల ధరలు పెంచాలనుకుంటే అందులో 20 శాతం కార్మికుల వెల్ఫేర్ ఫండ్ కు అందిస్తేనే అనుమతి జీవో అందించేలా నిబంధనలు సడలిస్తామన్నారు. కార్మికసంఘాల అసోసియేషన్ భవన్ నిర్మాణానికి ఆర్థిక సాయం అందిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.భారత్ ఫ్యూచర్ సిటీలో సినీ ఫైటర్స్ ట్రైనింగ్ కు స్థలం కేటాయిస్తామన్నారు. కర్ణుడు ప్రాణం పోయినా మిత్ర ధర్మం వదలలేదని, అలాగే మీకు అండగా నిలబడాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. మూవీ ఇండస్ట్రీని ఆదుకునే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. నవంబర్ చివరి వారంలో సినీ కార్మికుల సమస్యలపై మరోసారి సమావేశమవుతామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కోసం ఒక ప్రణాళికతో ముందుకు వెళతామన్నారు. ఆలోచనలో చిత్తశుద్ధి ఉంటే ప్రకృతి కూడా సహకరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# కవిత, రేవంత్ రెడ్డి బిజినెస్ పార్ట్‌నర్లు

**మొదటిపేజీ తరువాయి** – డైరెక్షన్‌లోనే కవిత నడుస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. కవిత చేపట్టిన 'జనం బాట' యాత్రపై ఆయన తీవ్రంగా స్పందించారు."అసలు కవిత ఎవరు? జాగృతి ఏంటి?" అని ప్రశ్నించారు. కవిత 'జనం బాట' యాత్ర తీహార్ జైలుకు దారితీస్తుందని, మూడు నాలుగేళ్లలో ఆమె ఆశయం నెరవేరుతుందని ఎద్దేవా చేశారు. గతంలో కాంట్రాక్టర్లు ఆమె వేధింపులకు భయపడి పారిపోయారని ఆరోపించారు. అణగారిన వర్గాల విద్యార్థులు ఎదగకూడదనే కుటిల ఆలోచనతోనే కల్వకుంట్ల కుటుంబం బీసీ, ఎస్సీ, ఎస్టీల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఆపిందని విమర్శించారు. ఒక తరాన్ని మొత్తం అణగదొక్కిన చరిత్ర వారిదని మండిపడ్డారు.ఎమ్మెల్సీ పదవికి కవిత చేసిన రాజీనామాను వెంటనే ఆమోదించాలని బీజేపీ తరఫున మండలి ఛైర్మన్‌కు లేఖ రాస్తున్నట్లు అరవింద్ తెలిపారు. "రేవంత్ రెడ్డికి, కవితకు మధ్య ములాఖత్ ఏంటి? ఆమె రాజీనామాను ఎందుకు ఆమోదించడం లేదు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. కవితతో రేవంత్ రెడ్డి కొత్త పార్టీ పెట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారిద్దరూ బిజినెస్ పార్ట్‌నర్లు అని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు.ఇదిలా ఉండగా, ఎమ్మెల్సీ కవిత 'జనం బాట' పేరుతో తెలంగాణ వ్యాప్తంగా సుదీర్ఘ యాత్రకు శ్రీకారం చుట్టారు. తన మెట్టినిల్లు నిజామాబాద్ నుంచే ఈ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర దాదాపు నాలుగు నెలల పాటు, వచ్చే ఏడాది ఫిబ్రవరి 13 వరకు కొనసాగనుంది. ఈ పర్యటనలో తన తండ్రి కేసీఆర్ ఫొటో లేకుండా, కేవలం ప్రొఫె



. సర్ జయశంకర్ ఫొటోతోనే ఆమె ప్రజల్లోకి వెళ్లడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
బుధవారం 29-10 - 2025

# 30న జరిగే విద్యాసంస్థల బందును విజయవంతం చేయండి..

## ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గంధసిరి జ్యోతిబసు.




**డోర్నకల్, తెలంగాణ సేన ప్రతినిధి :** ఈనెల 30వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ, బీఈడీ, పీజీ మరియు ప్రభుత్వ యూనివర్సిటీల బందును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతి బస్సు పిలుపునిచ్చారు,ఈ సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు విద్యార్థుల స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 7800 కోట్ల స్కాలర్షిప్లో పెండింగ్లో ఉండడం వలన పేద విద్యార్థులకు చదువు అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని కనీసం విద్యాశాఖ మంత్రి లేరని మండిపడ్డారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మరిపెడ మండల కన్వీనర్ పెద్దపులి బాసు, మండల నాయకులు వినయ్, ప్రవీణ్, యాకన్న ,మహేశ్వరి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# కాచారం శ్రీ వాసవి మాత ఆలయం లో కార్తీక మాసం పూజలు



**తెలంగాణసేన :** యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం కైలాసపురం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి,రేణుకా బసవ లింగేశ్వర స్వామి ఆలయం లో మంగళవారం కార్తీకమాసం ప్రత్యేక పూజలు, అన్నదాన ప్రసాద వితరణ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు, భువనగిరికి చెందిన వ్యాపారవేత్త శ్రీనివాస కిరాణం బుస శ్రీనివాస్ కృష్ణవేణి అమ్మవారికి చీరే సారె వారి సౌజన్యంతో అన్నదానం జరుపబడింది, బుస సంతోష్ సాయి మమత బుస వెంకటేష్ విద్య హైదరాబాద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పుట్టపర్తి సాయిబాబా సేవా సమితి అధ్యక్షులు భువనగిరి అధ్యక్షులు సోమ కృష్ణమూర్తి గుప్తా నల్లవెల్లి మండలం శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం వ్యవస్థాపకులు తాటి పెల్లి రవీందర్ గుప్తా ఐవిఎఫ్ జిల్లా వాణిజ్య శాఖ అధ్యక్షులు కుకుటపు చంద్రశేఖర్ గుప్త ఐ వి ఎఫ్ భువనగిరి ప్రధాన కార్యదర్శి బిజ్జాల శ్రీనివాస్ గుప్త. ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ యాదగిరిగుట్ట నిలిగొండ వెంకటేశ్వర్లత జంపన్న రేణుక రాములు అంజమ్మ. ఈ కార్యక్రమంలో మార్కండేయ భక్తులు భోగ పాండురంగం రూప ఎక్కలదేవి సోమరాజు. సుంచు శివకుమార్ అంజలి సంచులక్ష్మి పాల్గొన్నారు

# ముధోల్‌లో హుండీ దొంగ అరెస్ట్




**ముధోల్, అక్టోబర్ 28 :తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్ :పట్టణంలోని జెట శంకర్ దేవాలయంలో హుండీ పగులగొట్టి దొంగతనం చేసిన కేసులో పోలీసులు ఒక నిందితుడిని అరెస్ట్ చేశారు. ఎస్సై బిట్ల పెర్సీస్ తెలిపిన వివరాల ప్రకారం.. గత ఆగస్టు 12న గుర్తు తెలియని వ్యక్తి దేవాలయ హుండీని పగులగొట్టి నగదు దొంగిలించాడు. ఈ ఘటనపై పిర్యాదు దారుడు వరగంటి విట్టల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మంగళవారం (అక్టోబర్ 28) సాయంత్రం ముధోల్ ఐబీ చౌక్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులు కనిపించగానే పారిపోతున్న వ్యక్తిని అనుమానాస్పదంగా పట్టుకున్నారు. పట్టుకున్న వ్యక్తి ఓర్సా లక్ష్మణ్ (25) బాసర గ్రామ వాసి. విచారణలో అతను దేవాలయ హుండీ దొంగతనాన్ని ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి రూ.1500 నగదు బైక్ ( బోధన్ పట్టణంలోని ఒక మెకానిక్ షాప్ ముందు నుండి దొంగతనం చేసినది) స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# మాజీ మంత్రి హరీష్ రావు తండ్రి సత్యనారాయణ కి మాగంటి సునీత నివాళులు.



**తెలంగాణ సేన న్యూస్:**జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ , మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీ తన్నీరు హరీష్ రావు తండ్రి శ్రీ తన్నీరు సత్యనారాయణ రావు మరణవార్త తెలుసుకొని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వెంటనే తన ముగ్గురు పిల్లలతో కలిసి హరీష్ రావు నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# సైబర్ ఆర్థిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్.




**ముధోల్. అక్టోబర్28: తెలంగాణ సేన న్యూస్:** ప్రతి ఒక్కరు సైబర్ ఆర్థిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ముధోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ అన్నారు. ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో మంగళవారం రాత్రి పోలిస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, మూఢనమ్మకాల పట్ల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సైబర్ నేరాల పై విడియో రూపంలో ప్రదర్శించారు.అలాగే మూఢనమ్మకాల పై ప్రముఖ మెజిషన్ సుధాకర్ అవగాహన కల్పించారు.ఆనంతరం ఎస్ఐ మాట్లాడారు.అపరిచిత వ్యక్తులు పోన్ చేస్తే ఓటిపి చెప్పవద్దున్నారు. బ్యాంకు వారు నేరుగా ఎప్పుడూ పోన్ చేయరని తెలిపారు. ఈవిషయం ను ప్రతి ఒక్కరు గమనించగలరని సూచించారు. ఇలాంటి పోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా పోన్ కాల్స్ వస్తే పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని అన్నారు. గ్రామాల్లో బాబాల మోసాలు పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. యువకులు మత్తు పదార్థాల వాడకాన్నికి దూరంగా ఉండాలన్నారు. ఏదైనా సమాచారం తెలిసిన వెంటనే పోలిసులకు తెలియజేయలన్నారు.గ్రామంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయించుకోవాలని అన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సారిగా పాటించాలన్నారు.నిర్మల్ పోలిస్ మీ పోలిసు పనిచేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ తరపున వినతి పత్రం



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 28 (తెలంగాణ సేన) :** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమా అగ్రవాల్ వేములవాడ ఆలయంలో అభివృద్ధి పనుల్లో భాగంగా కోటిలింగాలను అక్కడి నుండి మార్చే ప్రయత్నం చేస్తున్నారు కానీ ఆలయ ప్రాంగణంలో ఇతర మతస్తుల నిర్మాణాలు కూడా ఉన్నవి వాటిని జరపకుండా కోటిలింగాలను జరపాలని ప్రయత్నం చేస్తున్నారు దీనివలన హిందువుల మనోభావాలు దెబ్బతింటాయి కనుక ముందుగా దర్గాను తొలగించిన తర్వాత ఏ కార్యక్రమమైన చేపట్టాలని భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ తరపున జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి గారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం మరియు సంతోష్ రెడ్డి బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజు రెడ్డి జిల్లా కార్యదర్శి గొప్పడి సురేందర్రావు జిల్లా మీడియా కన్వీనర్ కాసుగంటి రాజు రావు మరియు సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మరియు వివిధ మండలాల అధ్యక్షులు వేణుగోపాలరావు కోడె రమేష్ మీరాల్కర్ బాలాజీ వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ బురుగుపల్లి పరమేష్ సౌల క్రాంతి మరియు బిజెపి సీనియర్ నాయకులు గజ బింకర్ చందు మరియు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ నేడు భైంసా లో అందుబాటులో.



**భైంసా:అక్టోబర్ 29:తెలంగాణ సేన న్యూస్ :** జిల్లా ప్రజలకు సమాచారం – రేపు, అనగా 29.10.2025 (బుధవారం) నాడు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు, నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్, భైంసా క్యాంప్ కార్యాలయంలో ప్రజల పిర్యాదులు స్వీకరించేందుకు అందుబాటులో ఉంటారు.

# బాలానగర్ పత్తి రైతుల సమస్య కు పరిష్కారం



## ఏళ్ల తరబడిగా తీరని సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

## బాలానగర్ రైతులు షాద్ నగర్ లో పత్తి విక్రయించడానికి అనుమతి ఇస్తామన్న ఇస్తామన్న సీసీఐ చైర్మన్

## – ముంబైలో సీసీఐ చైర్మన్ ను మంత్రి కోమటిరెడ్డి తో పాటు కలిసి పత్తి రైతుల సమస్యను వివరించిన

## ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి రాష్టం లో పత్తి రైతుల సమస్యలు పరిష్కరించడానికి సహకరిస్తానని

## హామీ ఇచ్చిన సీసీఐ ఛైర్మన్

**తెలంగాణ సేన న్యూస్ : జడ్చర్ల** నియోజకవర్గంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని, బాలానగర్ మండలం చెందిన రైతులు షాద్ నగర్ పత్తి కొనుగోలు కేంద్రంలో తాము పండించిన పత్తిని అమ్ముకోవడానికి అనుమతులు ఇస్తామని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సీసీఐ) సిఎండి లలిత్ కుమార్ గుప్తా హామీ ఇచ్చారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెల్లడించారు. దీంతో తాము పండించిన పంటను అమ్ముకోవడానికి బాలానగర్ ప్రాంత రైతులు ప్రస్తుతం పడుతున్న ఇబ్బందులు తీరిపోతాయని చెప్పారు. ముంబైలోని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ( సీసీఐ) కార్యాలయంలో మంగళవారం చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లలిత్ కుమార్ గుప్తాను రాష్ట్ర %=ఒదీ% శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారితో పాటుగా వెళ్లి కలిశామని, ఈ సందర్భంగా నియోజకవర్గంలో పత్తి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఇబ్బందులపై ఆయనతో చర్చించి, వాటి పరిష్కారానికి వినతిపత్రాన్ని అందజేసామని మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో అనిరుధ్ రెడ్డి తెలిపారు. బాలానగర్ మండలానికి చెందిన పత్తి రైతులు తాము పండించిన పంటను అమ్ముకోవడానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న జడ్చర్ల పత్తి కొనుగోలు కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని చెప్పారు.బాలానగర్ కు కేవలం 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న షాద్నగర్ పత్తి కొనుగోలు కేంద్రంలో వారి పంటను అమ్ముకోవడానికి రైతులను అనుమతించకపోవడంతో దూరభారమైనప్పటికీ జడ్చర్ల కు వారు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు.దీని వల్ల రవాణ ఖర్చులు రెట్టింపు అవుతుండటంతో రైతులు నష్టపోతున్నారని, అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ఈ విషయాన్ని లలిత్ కుమార్ గుప్తా కు వివరించగా ఆయన బాలానగర్ పత్తి రైతులు షాద్నగర్ పత్తి కొనుగోలు కేంద్రంలో పత్తి నీ విక్రయించుకోవడానికి అవసరమైన అనుమతులు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు అనిరుధ్ రెడ్డి వివరించారు. కాగా రాష్ట్రంలో పత్తి పంట సాగు విస్తీర్ణం 45 లక్షల ఎకరాలకు పైగా ఉందని,అయితే ఈ సీజన్‌లో అకాల వర్షాలు, సైక్లోన్ ప్రభావం, పురుగు దాడులు, మరియు పెరిగిన ఉత్పత్తి ఖర్చులు రైతులను తీవ్రంగా కుంగదీశాయనీ ఛైర్మెన్ కు వివరించారు. పత్తికి కనీస మద్దతు ధర ప్రకటించినా మార్కెట్‌లో రైతులు దాన్ని పొందలేకపోతున్నారనీ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వెంటనే జోక్యం చేసుకొని.. మద్దతు ధరను పెంచడం, ప్రతి పత్తి సాగు జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, గత సీజన్ల బకాయిలను తక్షణమే విడుదల చేయడం, పంట నష్టపోయిన రైతులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడం,పురుగు నిరోధక విత్తనాలపై పరిశోధన, పంపిణీ బలోపేతం చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అనిరుధ్ రెడ్డి లలిత్ కుమార్ గుప్తా కు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తక్షణ చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.



# ముధోల్ యువకుల మానవతా సేవ

## నిమ్స్ ఆస్పత్రిలో రక్తదానం

**ముధోల్:అక్టోబర్ 29:తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్ గ్రామానికి చెందిన మీర్ ఫురా?న్ అలీ గారికి హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో అత్యవసరంగా రక్తం అవసరమైన సందర్భంలో, గ్రామానికి చెందిన యువకులు మానవతా దృక్పథంతో ముందుకొచ్చి అద్భుతమైన సేవను అందించారు. ఈ విషయం తెలియగానే, సామాజిక కార్యకర్తలైన మీర్ వాజిద్ అలీ, తలహా, షఫీ వదిన్, పి. ఆకాష్‌లు వెంటనే హైదరాబాదుకు చేరుకుని రక్తదానం చేశారు. వారి ఈ చొరవ సమాజంలో సానుకూల సందేశాన్ని అందించింది. ఈ రక్తదాన కార్యక్రమంలో సబీర్, నసీర్, మోసిన్, కిరణ్, సయ్యద్ అంజద్, సల్మాన్ తదితర యువకులు కూడా పాల్గొని తమ వంతు సహకారాన్ని అందించారు. ఈ యువకులు చూపిన సేవా మనోభావం స్థానికులు, బంధువులు, సన్నిహితులచే ఎంతగానో ప్రశంసించబడింది. ఈ సందర్భంగా సమాజంలో ఇలాంటి మానవతా సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు. రక్తదానం అనేది కేవలం రక్తాన్ని ఇవ్వడం మాత్రమే కాదు, అది ఒక ప్రాణదానంగా పరిగణించబడుతుంది. ఈ భావనతో ముందుకొచ్చిన ముధోల్ యువకులు సమాజంలో సానుకూల మార్పుకు ఒక ఉదాహరణగా నిలిచారు. వారి ఈ మహత్కార్యానికి సమాజం నుండి శుభాకాంక్షలు, ప్రశంసలు వెల్లువెత్తాయి. ఇలాంటి సేవా కార్యక్రమాలు యువతలో సామాజిక బాధ్యతను పెంపొందించడమే కాకుండా, సమాజంలో ఐక్యతను, సహకార భావనను కూడా పటిష్ఠం చేస్తాయి. ముధోల్ యువకులు చేసిన ఈ మానవతా సేవ ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని ఆశిద్దాం.

# జగద్గురుల ఆశీస్సులతో వేములవాడ ఆలయ అభివృద్ధికి నూతన దశ...

## సీఎం రేవంత్ రెడ్డి సంకల్పానికి నిదర్శనం – వేములవాడ రాజన్న ఆలయం

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**తెలంగాణ సేన :** హైదరాబాద్ నల్లకుంట శంకరమఠంలో శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వచనం పొందారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గణపతి, శారదాంబ, చంద్రమౌళీశ్వర స్వామి మరియు ఆదిశంకరాచార్యుల ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మ విజయ యాత్ర లో భాగంగా హైదరాబాద్ కు విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు తెలియజేశారు. ముఖ్యంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, యాత్రికుల సౌకర్యాల విస్తరణ, మౌలిక వసతుల మెరుగుదల, దివ్యక్షేత్ర పునరుద్ధరణ ప్రణాళికలను వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని వేములవాడ ఆలయ అభివృద్ధి పట్ల ప్రభుత్వ కట్టుబాటు మరియు జరుగుతున్న పనుల పురోగతిని స్వామివారికి వివరించారు. జగద్గురుల ఆశీస్సులతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం మరింత వైభవంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

# పోలీస్ అమరవీరుల స్ఫూర్తితో సిరిసిల్లలో రక్తదాన శిబిరం

## రక్తదానం చేసిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు ఏడపెల్లి మహేష్



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 28 (తెలంగాణ సేన) :** తెలంగాణ పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మంగళవారం ఘనంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. దేశ సేవలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ప్రజా సేవలో, సామాజిక బాధ్యతలో తన వంతు సేవను గుర్తిస్తూ వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ , ఎస్ ఐ వెంకట్రాజం అభినందించారు.

# శత జయంతి భజనలు



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** 100వ జయంతిలో వంద భజనలు , శతజయంతి లో భజనలు, సత్య సాయి బాబా మందిరం ర కన్వీనర్ డాక్టర్ నందకిషోర్ , స్థానిక నర్సంపేట పట్టణం యందు శ్రీశ్రీ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆలయ మందిరంలో శ్రీ సత్య బాబా శతజయంతి 100 సంవత్సరాల జయంతి వేడుకలు నిర్వహించగా భక్తులు పురుషులు స్త్రీలు పాల్గొనగా సత్య సాయి బాబా నామంతో 100 పాటలతో భజనలు చేయగా సత్య సాయి బాబా చిత్రపటాలను పుష్పాలతో అలంకరణ చేసి పూజలు చేయగా స్వామి చిత్రపటానికి నైవేద్యం సమర్పిస్తూ భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందని డాక్టర్ నందకిషోర్ అంద్రు రాజేంద్రప్రసాద్ వనజ రెడ్డి అన్నారుద.

# అభివృద్ధి పేరుతో భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దు...

## దర్గా–కోటిలింగాల అంశంపై స్పష్టత ఇవ్వాలి

## బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ డిమాండ్






**వేములవాడ, అక్టోబర్ 28 (తెలంగాణ సేన) :** రాజన్న క్షేత్రం వేములవాడలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న రినోవేషన్ పనులు భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్నాయని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. మంగళ వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...గత నాలుగు, ఐదు నెలలుగా దేవాలయం పనులు ఎప్పుడు మొదల వుతాయి, ఎప్పుడు పూర్తవుతాయి అనే అంశంలో స్పష్టత లేకుండా జరుగుతున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు కూడా ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదు. అధికార పార్టీ మాత్రం తాము అభివృద్ధికి అడ్డుగా మారుతున్నామనే తప్పుడు ప్రచారం చేస్తోంది. కానీ మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అభివృద్ధికి వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. గత పది, పదిహేను రోజులుగా పునర్నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్న ఆయన, “మేము వాటికి వ్యతిరేకం కాదు. అయితే కనీసం భక్తులకు రెండు నుంచి మూడు గంటలైనా దర్శనం కల్పించాలని మే 14న బంద్ సమయంలో అఖిలపక్ష కమిటీ తరఫున ఇదే డిమాండ్ చేశామని గుర్తుచేశారు. కోటిలింగాలను తొలగించే ఆలోచన భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని అదే సమయంలో ఆలయంలో ఉన్న దర్గాను అలాగే ఉంచి, కోటిలింగాలను మాత్రమే తొలగిస్తే మతపరమైన ఉద్రిక్తతలు తలెత్తే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం రెండు అంశాలపై సమాన నిర్ణయం తీసుకోవాలన్నారు. లేకుంటే కోట్లాది హిందువుల ఆత్మగౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. దేవాదాయ శాఖ సెక్యులర్ శాఖనా? లేక మతపరమైన శాఖలా?” అని ప్రశ్నించిన ప్రతాపరామకృష్ణ, “పవర్ ప్రెజెంటేషన్ రోజున కూడా అధికారులు దర్గా అంశంపై స్పష్టత ఇవ్వలేదన్నారు. ఇది భక్తుల్లో అనుమానాలు కలిగిస్తుందని విమర్శించారు. వేములవాడలో హిందూ, ముస్లిం వర్గాలు శతాబ్దాలుగా సామరస్యంగా జీవిస్తున్నప్పటికీ, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఆ సామరస్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ అంశంపై స్పందించాలని కోరారు. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, రెండు వర్గాల మధ్య సమతౌల్యం ఉండేలా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. దేవాదాయ శాఖ ఒక వారం రోజుల్లో దర్గా అంశంపై స్పష్టత ఇవ్వాలి. లేకపోతే బీజేపీ భవిష్యత్ కార్యాచరణలో రాజీ ఉండదన్నారు. ఇది కేవలం బీజేపీ సమస్య కాదు, హిందూ సమాజ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం. అవసరమైతే మళ్లీ వేములవాడ బంద్ పిలుపునిస్తామని ప్రతాపరామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ , రేగుల మల్లికార్జున్, సంటి మహేష్,వివేక్ రెడ్డి, సాయి, బిల్లాకృష్ణ, మహంకాళి శ్రీనివాస్, రేగుల రాజ్ కుమార్, రేనికిందిఅశోక్, కటకం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రం కు ఇంచార్జి లు




**కొత్తగూడ తెలంగాణ సేన :** రైతు వేదిక కొత్తగూడ యందు ధాన్యం కొనుగోలు కేంద్రం లలో సంబంధిత ఇంచార్జ్ లకు తీసుకోవల్సిన చర్యల గూర్చి అవగాహన సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు ఇవ్వడం జరిగినది ఇట్టి సమావేశం నకు ఈ దిగువ తెలిపిన అధికారులు హాజరు అయినారు తహసీల్దార్ – రెవెన్యూ ఇన్స్ పెక్టర్, గ్రామ పరిపాలన అధికారులు మండల వ్యవసాయ అధికారి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు PACs CE మరియు సెంటర్ ఇంచార్జ్ లు, ట్యాబ్ ఆపరేటైర్లు .APM మరియు సెంటర్ ఇంచార్జ్ లు, ట్యాబ్ ఆపరేటర్లు GCC మేనేజర్ మరియు సెంటర్ ఇంచార్జ్ లు మరియు ట్యాబ్ ఆపరేటైర్లు పైన తెలుపబడిన అధికారులు వారి శాఖా ల వారిగా సంబంధించిన సిబ్బంది కేంద్రాల వారిగా పాటించ వలసినవి వివరాలు మరియు ఇందువెంట హాజరు అయినవారి సంతకాలు పెట్టిన వివరాలు తెలిపారు.

## విద్యార్థులకు పోలీస్ శాఖ పై
# అవగాహన కలిగి ఉండాలి




**తెలంగాణ సేన: అక్టోబర్ 28: ( బాసర )** : నిర్మల్ జిల్లా :-బాసర పోలీస్ స్టేషన్లో నాగభూషణ్ విద్యార్థులు పోలీసు శాఖపై అవగాహన కలిగి ఉండాలని ముధోల్ సీఐ మల్లేష్ అన్నారు. మంగళవారం బాసర పోలీస్ కార్యాలయంలో నాగభూషణ్ విద్యార్థులు పోలీస్ స్టేషన్ ను సందర్శించి, విధి ని ర్వహణలో పోలీసులు చేస్తున్న సేవ లపై విద్యార్థులకు సీఐ తెలియజేశారు. పోలీసులు వినియోగించే ఆయు ధాలు, నేరం జరిగిన స మయంలో వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ రిజిస్టర్ ఏలా నమోదు చేయాలని విద్యార్థుల కు క్లుప్తంగా తెలియజేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ సమాజం శాంతి యుతంగా కొనసాగాలంటే పోలీస్ తన విధి నిర్వహణలో అంకితభావం తో పనిచేయాలని అన్నారు. విద్యార్థులకు డయల్ 100, సైబర్ మోసాలు, డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి శ్రీనివాస్. కానిస్టేబుల్ , పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రెండు రోజుల్లో సోయా కొనుగుల కేంద్రం ఏర్పాటు చేస్తాం

తాసిల్దార్ పవన్ చంద్ర




**తెలంగాణ సేన అక్టోబర్ 28 ( బాసర ప్రతినిధి ) :** నిర్మల్ జిల్లా :- బాసర మండలంలోని తాసిల్దార్ ఆఫీసులో సోయా రైతులు మరో రెండు రోజుల్లో సోయా పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తాసిల్దార్ పవన్ చంద్ర అన్నారు.వాతావరణ శాఖ హెచ్చరిక మేరకు మొంథాతుఫాన్ ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉండడంతో సోయా కొనుగోలు ఆలస్యం అవుతుందని రైతులెవరు ఆందోళన చెందవద్దని తాసిల్దార్ పవన్ చంద్ర తెలియజేశారు . రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈఓ అజయ్,మండల రైతు సంఘం నాయకుడు ఆనంద్ బండారి, రైతులు పాల్గొన్నారు.

# ముధోల్‌లో హుండీ దొంగ అరెస్ట్





**ముధోల్, అక్టోబర్ 28 :తెలంగాణ సేన న్యూస్ :** ముధోల్ :పట్టణంలోని జెట శంకర్ దేవాలయంలో హుండీ పగులగొట్టి దొంగతనం చేసిన కేసులో పోలీసులు ఒక నిందితుడిని అరెస్ట్ చేశారు. ఎస్సై బిట్ల పెర్సీస్ తెలిపిన వివరాల ప్రకారం.. గత ఆగస్టు 12న గుర్తు తెలియని వ్యక్తి దేవాలయ హుండీని పగులగొట్టి నగదు దొంగిలించాడు. ఈ ఘటనపై పిర్యాదు దారుడు వరగంటి విట్టల్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మంగళవారం (అక్టోబర్ 28) సాయంత్రం ముధోల్ ఐబీ చౌక్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, పోలీసులు కనిపించగానే పారిపోతున్న వ్యక్తిని అనుమానాస్పదంగా పట్టుకున్నారు. పట్టుకున్న వ్యక్తి ఓర్సా లక్ష్మణ్ (25) బాసర గ్రామ వాసి. విచారణలో అతను దేవాలయ హుండీ దొంగతనాన్ని ఒప్పుకున్నాడు. అతని వద్ద నుండి రూ.1500 నగదు బైక్ ( బోధన్ పట్టణంలోని ఒక మెకానిక్ షాప్ ముందు నుండి దొంగతనం చేసినది) స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# బస్తీల్లో గులాబీ జోరు

– రైమత్ నగర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ముందంజ..

– బీ,ఆర్,ఎస్ పార్టీ –సోషల్ మీడియా కన్వీనర్ గోపీచంద్ యాదవ్





**తెలంగాణ సేన న్యూస్:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహీమత్ నగర్ డివిజన్ పరిధిలోని, ఆరోగ్య నగర్, నందినగర్, బస్తీలలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గోపీచంద్ యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జోరుగా కొనసాగింది. ప్రజలతో మమేకమై మీకు కారు కావాలా బుల్డోజర్ కావాలా అని ప్రజలతో ముచ్చటించాడు. ఇంటింటి ప్రచారంలో ప్రజలు కారే కావాలని ముక్తకంఠంతో స్థానికులు చెప్తున్నారు.ఈ సందర్భంగా గోపీచంద్ యాదవ్ బస్తి ప్రచారంలో ప్రజల తో అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేసిన కేసీఆర్ నాయకత్వంలోని బీ,ఆర్,ఎస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. ఆ సేవా సంకల్పాన్ని కొనసాగించాలంటే కారు గుర్తుకే ఓటు వేసి మాగంటి సునీతను గెలిపించాలన్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువత ఉత్సాహంగా పాల్గొని బీ,ఆర్, ఎస్,పార్టీ అభ్యర్థికి బలమైన మద్దతు తెలిపారు.

# గాయత్రి మైన్స్ పై మైనింగ్ అధికారులకు ఫిర్యాదు

– ఇష్టారాజ్యంగా మైన్స్ తవ్వ కాలు... ప్రమాదకరంగా గుంతలు

– సూచిక బోర్డులను ఏర్పాటు చేయని వైనం



**ముధోల్:28అక్టోబర్ (తెలంగా ణ సేన న్యూస్) :** ముధోల్:నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని పచవగుట్టపై గాయత్రి మైన్స్ కంపెనీ వారు మైన్స్ (తెల్లరాళ్లు) తీస్తున్న ప్రదేశంలో పెద్ద పెద్దగుంతలు ప్రమాదకరంగా ఏర్పడ్డాయి. గుంతల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయటం లేదని ఆర్ఐ నారాయణ పటేల్ గాయత్రి మైన్స్ కంపెనీ పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సంబంధిత కంపెనీ 15 సంవత్సరాల కు గుట్టను లీజుకు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా ఈ మైనింగ్ తరలిస్తుంది. అయితే గత 14 ఏళ్ల నుంచి మైన్స్ తరలించినప్పటికీ పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డ దగ్గర సూచిక బోర్డులు గాని ఎలాంటివి ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉందన్నారు. పలుమార్లు గ్రామస్థులు విన్నవించిన విషయాన్ని సంబంధిత కంపెనీ ప్రతినిధులకు తెలియజేసిన పట్టించుకోవడం లేదని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ చేనులో వెళ్లే రైతులకు ఎలాంటి సూచిక బోర్డు లను ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని రైతులు,గ్రామస్తులు తెలుపుతున్నారని ఆర్ఐ తెలిపారు.

# వాటోలి గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం పర్యావరణ పరిరక్షణకు నిదర్శనం





**భైంసా, అక్టోబర్28:తెలంగాణ సేన న్యూస్ :** భైంసా :మండలంలోని వాటోలి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాలుగో కొనసాగింది. శివాలయంలో మొక్కలు నాటడం ఆలయం చుట్టూ పిచ్చిమొక్కలు తొలగింపూ వంటి కార్యక్రమాలు గోపాల్ రావు పాటిల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భైంసా ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం విజయవంతంగా కొనసాగింది. సేవస్ఫూర్తి, పర్యావరణ పరిరక్షణ, యువతలో సామాజిక బాధ్యత పెంపొందించాలనే లక్ష్యంతో సాగుతున్న ఈ శిబిరంలో వాలంటీర్లు, అధ్యాపకులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. శివాలయంలో స్వచ్ఛ భారత్, ఆలయ ప్రాంగణంలో చెత్త, మురికి పరిసరాల శుభ్రత, డ్రైనేజీల పరిశుభ్రత వంటి కార్యక్రమాలను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సమన్వయంతో నిర్వహించారు. శివాలయం పరిసరాల పర్యావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సుమారు 50 మొక్కలను నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య మాట్లాడుతూ.. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత విద్యార్థులదేనని, పర్యావరణ పరిరక్షణ మన భవిష్యత్తుతో ముడిపడి ఉందని పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ జి.అర్చన, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆరె రాజు, డా. ఓం ప్రకాష్, నిర్మల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. సుధాకర్, డా.గంగాధర్, సుభాష్, సూర్యసాగర్, అధ్యాపకులు, కే రఘునాథ్, డాక్టర్ భీమ్రావు, యూ. రవికుమార్, డాక్టర్ పి.జి. రెడ్డి, డాక్టర్ శంకర్, డా, సంతోష్, శ్రావణ్య, హుజమ, తదితరులు పాల్గొని విద్యార్థులకు మానవీయ విలువలను గుర్తు చేశారు. మధ్యాహ్నం అనంతరం నిర్వహించిన ప్రత్యేక సెషన్‌లో డాక్టర్ చంద్రశేఖర్ హెల్త్ %ండ% హైజీన్, జీవనశైలి, పోషకాహారం, వ్యాయామం, మానసిక ఆరోగ్యం పై ఉపయోగకరమైన సూచనలు ఇచ్చారు. ఆరోగ్యమైన విద్యార్థే ఆరోగ్యమైన సమాజాన్ని నిర్మిస్తాడని ఆయన పేర్కొన్నారు. అలాగే సాయి కుమార్ టాస్క్ జిల్లా మేనేజర్ ఎంప్లాయ్ బిలిటీ స్కిల్స్ గురించి విద్యార్థులకు వివరించారు. ఉద్యోగం సంపాదించడానికి కావలసిన సాఫ్ట్ స్కిల్స్ వాటికి కావలసిన సామర్థ్యాల సంపాదన గురించి వివరించారు. దీనితోపాటు నిఖిల్ చంద్ర రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి పర్సనాలిటీ డెవలప్మెంట్ పై అవగాహన కల్పించారు. వ్యక్తిత్వ వికాసం, లక్ష్య సాధన, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, లీడర్‌షిప్ వంటి అంశాలపై ప్రభావవంతమైన ఉపన్యాసం ఇచ్చి వాలంటీర్లలో నూతనోత్సాహాన్ని నింపారు. గ్రామ ప్రజలు, స్థానిక ప్రతినిధులు, అధ్యాపకులు వాలంటీర్ల సేవాస్ఫూర్తిని అభినందించారు. పర్యావరణ పరిరక్షణలో యువత పాత్ర మహోన్నతమన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు వారిని సన్మానించారు.

# అభివృద్ధికి నోచుకోని ముధోల్





## నియోజకవర్గ కేంద్రంగా ఉన్న అన్ని రంగాల్లో వెనుకంజలో

**ముధోల్:అక్టోబర్ 28:తెలంగాణ సేన న్యూస్.:** ముధోల్:పేరుకే నియోజకవర్గ కేంద్రం. ఎలాంటి మౌలిక వసతులు లేని నియోజకవర్గ కేంద్రాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ముధోల్ పేరుంటుంది. నిజాం కాలం నుండి తాలూకా కేంద్రంగా ఉన్న అభివృద్ధికి మాత్రం నోచుకోలేని పరిస్థితి ముధోల్ కు ఉంది.అన్ని రంగాల్లో ముధోల్ నియోజకవర్గ కేంద్రం వెనుకబడి ఉందనేది స్పష్టం.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఆవిర్భావ అనంతరం సైతం ఎందరో ప్రజాప్రతినిధులు మారిన ముధోల్ పరిస్థితి మాత్రం గడ్డెక్కలేదు.ముధోల్ వెనుకబడడానికి కారణం ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం సైతం తోడైందనడానికి ఎలాంటి సందేహం లేదు.ప్రజలకు సేవలందించే అతి ముఖ్యమైన రెవెన్యూ కార్యాలయం,ప్రభుత్వ ఆసుపత్రి భవనాలు పెచ్చులతో కూడి కూలిపోయే స్థితికి చేరాయి.ఇలా పాత భవనాల్లోనే ప్రభుత్వ కార్యకలాపాలు సాగుతున్నాయి.ఇంతే కాకుండా ఇటీవల ప్రకటించిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ఏర్పాటుకు సైతం ముధోల్ కు ప్రాధాన్యత నివ్వలేదు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ ఏర్పాటుకు స్థల సేకరణ జరిగిన ఏర్పాటుకు నోచుకోకపోవడానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ముధోల్ నియోజకవర్గం పై ఎంత శ్రద్ధ చూపిస్తున్నారో ప్రజలకు తేటతెల్లమవుతోంది.ప్రతి సారి అభివృద్ధి విషయంలో ముధోల్ కు మొండిచేయి చూపడం పరిపాటిగా మారింది.

### సారు మాపై దయతలచండి

### వైద్యం కోసం వేడుకుంటున్న ముధోల్ ప్రజలు

సారు మాపై దయతలచాలంటూ కనీస వైద్య సదుపాయాలు కల్పించాలని ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు వేడుకుంటున్నారు స్థానిక ప్రజలు. పాత భవనంలోనే ఎలాంటి సదుపాయాలు లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే సేవలు కొనసాగుతున్నాయి.గత ప్రభుత్వ హయాం లో మార్చి నెల 2022 సంవత్సరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సామాజిక ఆసుపత్రిగా మారుస్తూ 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి నాటి మంత్రి హరీష్ రావు శంకుస్థాపన చేశారు.30 పడకల ఆసుపత్రి భవనం నిర్మాణం ప్రారంభించిన అది బేస్ మెట్ లెవెల్ కే పరిమితమైంది.దీంతో ముధోల్ తో పాటు చుట్టూ పక్కల ప్రజలకు వైద్యం అందక ఇతర ప్రాంతాలకు వెళ్ళి వ్యయప్రయాసాలతో ఇబ్బందులకు గురవుతున్నారు.ఎన్నో ఏళ్ల నుండి ఇక్కడ కనీస వైద్య సదుపాయాలు అందడంలేవు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనుండి సామాజిక ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడంతో ఒక సూపరిండెంట్,ముగ్గురు వైద్యులను నియమించిన ఓపీ సేవలు అందడం వరకే పరిమితమయ్యాయి. అత్యవసర సేవలందక కొందరి ప్రాణాలు పోతున్నాయి. రాత్రి సమయాల్లో వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంతో స్థానిక ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ముధోల్ ప్రజలకు నిత్యం వైద్య సేవలందించేలా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

### నిరంతరం వైద్య సేవలందించేలా చర్యలు తీసుకోవాలి

**: వరగంటి జీవన్ స్థానిక నాయకులు**



నియోజకవర్గ కేంద్ర ప్రజలకే కాకుండా చుట్టూ పక్కల ఉన్న గ్రామాల ప్రజలకు నిరంతరం వైద్య సేవలందించేలా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని విన్న వించారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడి ప్రజలకు వైద్యం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ముధోల్ నియోజకవర్గానికి కేటాయించబడ్డ 30 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తి చేయడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి భవన నిర్మాణం పూర్తి చేసి ఇక్కడి ప్రజలకు నిత్యం వైద్యం అందేలా అధికారులను మార్గనిర్దేశం చేయాలని కోరారు.నూతన ఆసుపత్రి భవనం ఏర్పడే వరకు పాత భవనంలోనైనా మృతదేహాలను పోస్టుమార్టం నిర్వహించడానికి మార్చురీని ఏర్పాటు చేయాలని విన్నవించారు.

# అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా శ్రీ చైతన్య పాఠశాల

విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన

ఉపాధ్యాయుడి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి





**మహబుబాబాద్ జిల్లా తెలంగాణ సేన అక్టోబర్ 28 :** అనుమతులు లేకుండా పాఠశాల నిర్వహించడమే కాకుండా ు అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న శ్రీ చైతన్య యజమానంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలిని డి ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో పాఠశాల గేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జాతీయ సహాయ కార్యదర్శి శాంతికుమార్,రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్లు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని శ్రీ చైతన్య పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన సమాజాన్ని కుదిపేసింది. విద్యార్థుల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ఉన్న ఉపాధ్యాయుడు ఇలాంటి నీచమైన చర్యలకు పాల్పడటం విద్యా వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసింది అని,తక్షణమే శ్రీ చైతన్య పాఠశాల ఉపాధ్యాయుడి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ %ఖాళీ×% ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సహాయ కార్యదర్శి శాంతికుమార్, రాష్ట్ర కార్యదర్శి కెలోత్ సాయి కుమార్, గుగులోతు సూర్య ప్రకాష్ లు మాట్లాడుతూ ఈ ఘటనపై ప్రజలు, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భద్రతను నిర్ధారించడంలో విఫలమైన పాఠశాల యాజమాన్యం కూడా సమానంగా బాధ్యత వహించాలి. అనుమతి లేకుండా పాఠశాల నిర్వహిస్తూ ఇలాంటి అసాంఘిక చర్యలకు ప్రోత్సాహం ఇస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని వెంటనే అరెస్ట్ చేయాలి. పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. విద్యార్థుల భద్రత కోసం అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కఠిన నియమాలు అమలు చేయాలి. బాధిత విద్యార్థికి న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. DSFI ఆధ్వర్యంలో ఈ ఘటనపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థుల హక్కులు, భద్రత, గౌరవం కోసం DSFI నిరంతరం పోరాటం కొనసాగిస్తోంది.ఈ ఘటన విద్యా వ్యవస్థలో ఉన్న లోపాలను బయటపెట్టింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, విద్యాశాఖ కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల భద్రతను కాపాడటం ప్రతి విద్యాసంస్థ యొక్క ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయుకులు గుగులోత్ శివ వర్మ, వెంకటేష్ రాము తదితరులు పాల్గొన్నారు.

# ఫైబర్ వల్ల మన శరీరానికి కలిగే ఉపయోగాలు ఏమిటి..? రోజుకు ఎంత ఫైబర్ అవసరం.. ఏమేం తినాలి..?

మనల్ని ఆరోగ్యంగా ఉంచేందుకు గాను అనేక రకాల పోషక పదార్థాలు సహాయం చేస్తాయి. వాటిల్ల ఫైబర్ కూడా ఒకటి. దీన్నే పీచు పదార్థం అని కూడా పిలుస్తారు. ఫైబర్ సాధారణంగా రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి సాల్యుబుల్ ఫైబర్ కాగా రెండోది ఇన్ సాల్యుబుల్ ఫైబర్. ఇవి రెండూ మనకు పలు ఆహారాల్లో లభిస్తాయి. సాల్యుబుల్ ఫైబర్ నీటిలో కరుగుతుంది. ఇది పండ్లు, బీన్స్, చిరు ధాన్యాలు, గింజలు, కూరగాయల్లో అధికంగా ఉంటుంది. అలాగే ఇన్ సాల్యుబుల్ ఫైబర్ అంత త్వరగా నీటిలో కరగదు. కాస్త సమయం పడుతుంది. ఈ రకం ఫైబర్ మనకు ఎక్కువగా పండ్లు, గింజలు, కూరగాయలు, తృణ ధాన్యాల ద్వారా లభిస్తుంది. అయితే ఈ రెండు రకాల ఫైబర్‌లు మనకు ఎంతో మేలు చేస్తాయి. ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ తింటుండం వల్ల అనేక లాభాలు కలుగుతాయి.

**ఫైబర్ వల్ల కలిగే లాభాలు..**

ఫైబర్ వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం, పొట్టలో అసౌకర్యం తగ్గుతాయి. కొలెస్ట్రాల్, బీపీ నియంత్రణలో ఉంటాయి. ఇలా ఫైబర్ మనకు ఎంతో మేలు చేస్తుంది. అధికంగా బరువు ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. ఫైబర్ వల్ల జీర్ణాశయం నిండుగా ఉన్న భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. కనుక ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుండం వల్ల సులభంగా బరువును తగ్గించుకోవచ్చు.

**షుగర్ ఉన్నవారికి, జీర్ణ వ్యవస్థకు..**



ఫైబర్ ఉన్న ఆహారాలను రోజూ తింటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. మధుమేహం ఉన్నవారు రోజూ ఫైబర్ ఉండే ఆహారాలను తింటుంటే ఎంతగానో ఉపయోగం ఉంటుంది. అదేవిధంగా ఫైబర్ వల్ల మన జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా వృద్ధి చెంది ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. అజీర్తి ఉండదు. అలాగే గ్యాస్ ఏర్పడకుండా ఉంటుంది. ఫైబర్ ఉన్న ఆహారాలను తింటుంటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె పనితీరు మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**ఫైబర్ ఎంత అవసరం, ఏమేం తినాలి..?**

సాధారణంగా ఫైబర్ నీటిలో కరుగుతుంది. కనుక ఇది మన శరీరంలో నిల్వ ఉండదు. కనుక ఫైబర్ ఉండే ఆహారాలను రోజూ కచ్చితంగా తినాల్సి ఉంటుంది. ఇక ఫైబర్ పురుషులకు అయితే రోజుకు 30 గ్రాములు, స్త్రీలకు 25 గ్రాముల వరకు అవసరం అవుతుంది. 2 నుంచి 5 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు 15 గ్రాములు, 5 నుంచి 11 ఏళ్లు ఉన్నవారికి 20 గ్రాముల వరకు రోజూ ఫైబర్ కావాలి. ఫైబర్ ఎక్కువగా మనకు ఓట్స్, బార్లీ, యాపిల్ పండ్లు, సిట్రస్ జాతికి చెందిన నారింజ, నిమ్మ, గ్రేప్ ఫ్రూట్ పండ్లు, అరటి, పియర్స్, బెర్రీ పండ్లు, క్యారెట్లు, మొలకలు, చియా విత్తనాలు, అవిసె గింజలు, బ్రౌన్ రైస్, కినోవా, మొక్కజొన్న, బాదంపప్పు, వాల్ నట్స్, గుమ్మడి విత్తనాలు, కాలిఫ్లవర్, క్యాబేజీ, పచ్చి బఠానీ, కొత్తిమీర, పాలకూర, పుదీనా, తోటకూర, జామ పండ్లు, నల్ల శనగలు వంటి అనేక ఆహారాల్లో లభిస్తుంది. కనుక వీటిని రోజూ తింటుంటే ఫైబర్‌ను పొందవచ్చు. ఆరోగ్యంగా ఉండవచ్చు.

# తీవ్ర తుఫానుగా రూపాంతరం కాకినాడ వైపు మొంథా తుఫాను



కాకినాడ వైపు దూసుకొస్తున్నది. గంటకు 17 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న తుఫాను, మరికొద్దిసేపట్లో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని వాతావరణశాఖ అంచనా వేస్తున్నది

మొంథా తుఫాన కాకినాడ వైపు దూసుకొస్తున్నది.గంటకు17 కిలోమీ టర్ల వేగంతో కదులుతున్న తుఫాను, మరికొద్దిసేపట్లో తీవ్ర తుపానుగా రూపాంతరంచెందుతుందని వాతావర ణశాఖఅంచనావేస్తున్నది. మంగళవా రం సాయంత్రం లేదా రాత్రికి కాకినాడసమీపంలోతీరం దాటుతుం దని, దాదాపు 18గంటల పాటు ప్రభావం చూపనుందని పేర్కొంది. దీంతో కోస్తా జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలుకురుస్తాయనిహెచ్చరిం చిం ది.మొంథాతుఫానుప్రస్తుతం మచిలీప ట్నంకి230కి.మీ.దూరంలో, కాకినాడ`కి 310కి.మీ., విశాఖకు 370కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉన్నది. తీరం వెంబడిగంటకు 90–110 కి.మీ. వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. ఇప్పటికే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, నెల్లూరు, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 95 ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు రికార్డయ్యాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని విపత్తు నిర్వహణశాఖ అధికారులు సూచించారు. విజయవాడలో 16 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఏపీలో 17 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు.కాకినాడ జిల్లావ్యాప్తంగా ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తున్నది. తుఫాను ప్రభావంతో ఉప్పాడ తీరంలో భారీగా అలలు ఎగసిపడుతున్నాయి. దీంతో ఉప్పాడ నుంచి కాకినాడ వెళ్లే బీచ్ రోడ్డు ధ్వంసమైంది. కెరటాల తీవ్రతకు భారీ రాళ్లు రహదారిపై విరుచుకుపడుతున్నాయి. పలు ప్రాంతాల్లో కోతకు గురైన ఇండ్లు కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా, కోనసీమ జిల్లావ్యాప్తంగా అర్ధరాత్రి నుంచి వాన కురుస్తున్నది. దీంతో పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పాడింది. సముద్ర తీరప్రాంత ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.మొంథా తుపాను ప్రభావంతో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతికి వచ్చే 30కిపైగా విమానాలను రద్దు చేశారు. అదేవిధంగా 97 రైలు సర్వీసులు రద్దయ్యాయి. ఇక విశాఖకు వచ్చే 16 రైళ్లను అధికారులు క్యాన్సల్ చేశారు. ఇండిగో, ఎయిరిండియా సంస్థలు కూడా తమ విమాన సర్వీసులను రద్దు చేశాయి.

# కాంగ్రెస్‌తో ఆటోవాలా దివాలా!

మూడు రంగుల జెండా కింద మూడు చక్రాలు నలిగిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాపోయారు. ప్రతినెలా రూ.వెయ్యి భృతి ఇస్తామని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీలిచ్చి మోసం చేయడంతో రెండేండ్లలో 161 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మూడు రంగుల జెండా కింద మూడు చక్రాలు నలిగిపోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వాపోయారు. ప్రతినెలా రూ.వెయ్యి భృతి ఇస్తామని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీలిచ్చి మోసం చేయడంతో రెండేండ్లలో 161 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని అసెంబ్లీలో అడిగితే తప్పించుకుంటున్నదని ధ్వజమెత్తారు. కేసీఆర్ తెచ్చిన రూ.5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని ఎత్తేసి మోసం చేసిందని నిప్పులు చెరిగారు. నాడు డీజిల్ ధరలు పెంచి పన్నుల రూపంలో మోదీ, కేసీఆర్ ప్రజలను దోచుకుతింటున్నారని ఆరోపించిన రేవంత్‌రెడ్డి.. అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా డీజిల్ ధరలను ఎందుకు తగ్గించలేదని ప్రశ్నించారుసోమవారం ఆయన జూబ్లీహిల్స్ నుంచి తెలంగాణ భవన్ వరకు ఆటోలో ప్రయాణించి ఆటోడ్రైవర్లకు సంఘీభావం తెలిపారు. అనంతరం తెలంగాణ భవన్‌లో బీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. తాను ప్రయాణించిన ఆటో డ్రైవర్ మస్రత్‌అలీ ఆటోవాలాల దయనీయ పరిస్థితులను వివరించారని చెప్పారు. గతంలో ఆయనకు రెండు ఆటోలు ఉండేవని, ఒకటికి కిరాయికి ఇచ్చి మరోటి సొంతంగా నడుపుకొనేవాడని తెలిపారు. గతంలో రాహుల్‌గాంధీ కూడా ఆయన అద్దెకిచ్చిన ఆటోలో ప్రయాణించి అనేక హామీలు గుప్పించిన విషయాన్ని మస్రత్ అలీ చెప్పారని వివరించారు. కానీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని వాపోయారని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో రోజుకు రూ. 2500 సంపాదించి రంది లేకుండా బతుకెళ్లదీసిన మస్రత్.. ఇప్పుడు ఉన్న ఆటోలను అమ్మి కిరాయి ఆటో నడుపుతూ కేవలం రోజుకు రూ.600 సంపాదిస్తూ బతుకుబండీ లాగిస్తున్నాడని చెప్పారు. రాష్ట్రంలోని అందరు ఆటోడ్రైవర్ల పరిస్థితి ఇంచుమించు ఇదేవిధంగా ఉన్నదని చెప్పారు.ఓట్ల కోసం ఉద్దెర హామీలునాడు ఓట్ల కోసం ఉద్దెర హామీలిచ్చిన రేవంత్‌రెడ్డి..ఇప్పుడు ఎగనామం పెట్టి ఓటేసిన ప్రజలను నిలువునా ముంచుతున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఇస్తామని, ఆడబిడ్డలకు నెలకు రూ. 2500 ఖాతాల్లో జమచేస్తామని, బిడ్డ పెండ్లి చేస్తే తులం బంగారం పెడతామని అరచేతిలో స్వర్గం చూపి ఇప్పుడు ఖజానాలో పైసల్లేవని సాకులు చెప్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆటోడ్రైవర్లకు రూ. 24,000, ఆడబిడ్డలకు రూ. 60,000, వృద్ధులకు రూ.48,000 చొప్పున కాంగ్రెస్ సర్కారు బాకీ పడ్డదని



చెప్పారు.సుస్మిత ప్రశ్నలకు సమాధానాలేవి?పాలనను గాలికొదిలేసిన ముఖ్యమంత్రి, మంత్రులు కమీషన్ల కోసం కుమ్ములాడుకుంటున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ మధ్య నెలకొన్న వివాదమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. మంత్రి ఇంట్లో ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, కంపెనీ డైరెక్టర్‌ను విచారించకుండా వదిలేయడం దుర్మార్గమని నిప్పులు చెరిగారు. బస్టాప్‌లలో ఆటోలు పెట్టుకొంటే అమా యకులపై ఫైన్లు విధిస్తూ కేసులు పెట్టి వేధింపులకు గురిచేసే పోలీసులు అధికారపార్టీ నేతల అడుగులకు మడుగులొత్తడం తీవ్ర ఆక్షేపణీయమని మండిపడ్డారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే సీఎం, మంత్రుల అక్రమాలపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

# అమరావతికి బుల్లెట్ రైలు

**విమానాశ్రయంతో అనుసంధానం**

**రైల్వే ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**అమరావతిలో నిర్మించనున్న విమానాశ్రయంతో కలిసేలా బుల్లెట్ రైలు ప్రణాళిక**

ఏపీలో రవాణా, మౌలిక వసతుల అభివృద్ధి లక్ష్యంగా సీఎం చంద్రబాబు రైల్వే ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. పోర్టు ప్రాంతాలకు రైల్వే లైన్ అనుసంధానం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. మూలపేట, విశాఖపట్నం, కాకినాడ, రామాయపట్నం వంటి నూతన పోర్టులను రైల్వే నెట్వర్క్‌తో కలుపుతూ కనెక్టివిటీని బలోపేతం చేయాలని సూచించారు.సచివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో రూ.33,630 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పురోగతిని సీఎం పరిశీలించారు. ఇప్పటివరకు ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య రైల్వే అనుసంధానం మెరుగుపరచడంపై దృష్టి సారించినట్లు తెలిపారు. ఇకపై తూర్పు, పశ్చిమ దిశల్లో రైల్వే కనెక్టివిటీ విస్తరణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఎలివేటెడ్ కారిడార్లు, బుల్లెట్ రైల్ ప్రాజెక్టులు: హైదరాబాద్– బెంగళూరు, హైదరాబాద్–చెన్నై మార్గాల్లో హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. అమరావతిలో ఏర్పడనున్న అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కలుపుతూ బుల్లెట్ రైలును అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. చెన్నై–బెంగళూరు హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్ తిరుపతి మీదుగా వెళ్లేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.ఖరగ్‌పూర్ నుంచి ఆంధ్రప్రదేశ్ మీదుగా చెన్నై వరకు నిర్మించనున్న డెడికేటెడ్ రైలు రవాణా కారిడార్‌పై కూడా సీఎం చర్చించారు. నడికుడి–శ్రీకాళహస్తి మార్గంలో భూసేకరణను పూర్తి చేసేందుకు రూ.27 కోట్లు తక్షణమే విడుదల చేయాలని ఆదేశించారు. రైల్వే శాఖ ప్రతిపాదించిన అమరావతి, గన్నవరంలో కొత్త టెర్మినళ్ల నిర్మాణానికి భూమి కేటాయింపునకు సీఎం సమ్మతించారు. గుంటూరు–గుంతకల్లు డబ్లింగ్ పనులు, కాజీపేట–విజయవాడ మధ్య మూడో లైన్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు.ఐకానిక్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి: 'విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి రైల్వే స్టేషన్లను ఐకానిక్ స్టేషన్లుగా అభివృద్ధి చేయాలి. కొత్తగా నిర్మించనున్న అమరావతి స్టేషన్ వినూత్న రూపంలో ఉండాలి' అని సీఎం పేర్కొన్నారు. విజయవాడ స్టేషన్ ఆధునికీకరణ పనులను వేగంగా పూర్తి చేయాలని, తిరుపతి స్టేషన్ నుంచి ప్రయాణికులు బయటకు వచ్చేందుకు సౌలభ్యం కోసం స్కైవాక్ వంతెన నిర్మించాలని ఆదేశించారు. విశాఖపట్నం స్టేషన్‌ను జ్ఞానాపురం వైపు అభివృద్ధి చేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని సూచించారు.'అమృత్ భారత్ పథకం కింద జరుగుతున్న




పనులన్నీ ఈ డిసెంబరు లోపల పూర్తయ్యేలా చూడాలి. విశాఖలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యాలయ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి. కొత్తవలస–కిరండోల్, కొత్తవలస–విజయనగరం, దువ్వాడ–సింహాచలం మార్గాల్లో అదనపు లైన్ల నిర్మాణంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి. గోదావరి పుష్కరాలకు ముందే రాజమహేంద్రవరం స్టేషన్‌లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి' అని సీఎం ఆదేశించారు.పుష్కరాల కోసం ప్రత్యేక రైళ్లు: రాజమహేంద్రవరం స్టేషన్‌ను రూ.271 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నట్లు రైల్వే అధికారులు సీఎంకు వివరించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి 1,012 ప్రత్యేక రైళ్లు నడిపే ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. విజయవాడ, గుంటూరు నగరాల్లోని రైల్వే కోచింగ్ టెర్మినళ్ల విస్తరణ పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎంటీ కృష్ణబాబు, సాయిప్రసాద్, దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ శ్రీవాస్తవ, తూర్పు కోస్తా రైల్వే జీఎం పరమేశ్వర్ ఫంక్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నివారణలో కీలకంగా మెట్రో

**రోజుకు 10 లక్షల కిలోల కర్బన ఉద్గారాలకు బ్రేక్**

**వాహనాల నుంచి వెలువడుతున్న70 శాతం కాలుష్యం**

**వాహన కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించేందుకు అవకాశం ఉందని చెబుతున్న రవాణారంగ నిపుణులు**

**హైదరాబాద్ మెట్రోతో సాధ్యమవ్వనున్న కల**

ప్రస్తుతం హైదరాబాద్?లో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోతోంది. మరోవైపు వీటి నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. ఈ వాహన కాలుష్యాన్ని తగ్గించాలంటే ప్రజలు ప్రజా రవాణాను ఉపయోగించడం మంచిది. విద్యుత్తుతో నడిచే మెట్రో రైలు కిలోమీటర్? దూరానికి 10 యూనిట్లు మాత్రమే వినియోగిస్తుంది.

**వాహన కాలుష్యం తగ్గేందుకు అవకాశం :** ఎల్బీనగర్ నుంచి మియాపూర్ 29 కిలోమీటర్ల మార్గంలో ఒక ట్రిప్? దూరానికి 290 యూనిట్ల విద్యుత్తుతో ఏకంగా 1000 మందిని వారి గమ్యస్థానానికి చేర్చవచ్చు. ఈ విధంగా ఇంధన పొదుపులో హైదరాబాద్? మెట్రో ఇతర రవాణా సాధానాలతో పోలిస్తే కాలుష్య నివారణలో మరింత కీలకంగా మారింది. నగరంలో 70 శాతం కాలుష్యం వాహనాల నుంచి వెలువడుతోంది. మెట్రో రైలును అన్ని ప్రాంతాలకు విస్తరణతో వాహన కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించేందుకు అవకాశం ఉందని రవాణారంగ నిపుణులు చెబుతున్నారు.



**గత ఆర్థిక సంవత్సరంలో :** 2024–25 ఈ ఆర్థిక సంవత్సరంలో 38 మిలియన్? లీటర్ల ఇంధనాన్ని ఆదా చేసింది. ఆ సంవత్సరంలో సుమారు 109 మిలియన్? కిలోల కార్బన్? డై యాక్సైడ్?ను నిలువరించింది.వ్యక్తిగత వాహనాలకు దూరంగా ఉండటం వల్ల : ఇప్పుడున్న మెట్రో మార్గంలో హైదరాబాద్‌లోని మూడు కారిడార్లలో 69 కిలో మీటర్ల మేర మెట్రో పరుగులు తీస్తోంది. ప్రతిరోజూ 25,000ల కిలోమీటర్లు నడుస్తోంది. సగటున ప్రతిరోజూ 5 లక్షల మంది ఇందులో ప్రయాణిస్తున్నారు. వారు తమ వాహనాలను మెట్రో స్టేషన్లలో పార్క్ చేసి, మెట్రో ఎక్కి, తిరిగి వస్తున్నారు. వీరంతా తమ వ్యక్తిగత వాహనాలకు దూరంగా ఉండటం వల్ల నిత్యం 10 లక్షల కిలోల కర్బన ఉద్గారాలు తగ్గాయి. ఇందుకు 2.5 లక్షల యూనిట్ల విద్యుత్తు వినియోగిస్తోంది.

**40 శాతం ఆదా ఇలా :** రైలు బ్రేక్ వేసినప్పుడు 40 శాతం వరకు ఉత్పత్తి అయ్యే విద్యుత్తును తిరిగి వినియోగించుకునే వ్యవస్థతో గణనీయంగా ఇంధనం ఆదా అవుతోంది. అలానే 45 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఆదా చేసింది.

**పలకల ఏర్పాటు :** మెట్రో రైలు 2 డిపోలు, 41 స్టేషన్లపై సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేశారు. వీటి మొత్తం సామర్థ్యం 11 మెగావాట్ల వరకు ఉంది. మెట్రోరైలు విద్యుత్తు అవసరాల్లో 12 శాతం సోలార్? విద్యుత్తు సమకూరుస్తోంది.ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వరకు ప్రతిరోజూ అత్యంత రద్దీగా ఉండే మార్గంలో గంటకు 20 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. వీటిలో అత్యధికం ద్విచక్ర వాహనాలే ఉంటాయి. ఇటీవల కార్ల సంఖ్య కూడా బాగా పెరుగుతోంది. ఈ వాహనాలు నిత్యం 65,000ల కిలోల కర్బన ఉద్గారాలను వాతావరణంలోకి వదులుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ దేశంలోనే అత్యంత ఎక్కువ వాహన సాంద్రత ఉన్న రెండో నగరంగా ఉంది. పరిసరాలు వేడెక్కడానికి వాహన కాలుష్యమూ కారణమే. పర్యావరణహిత ప్రజా రవాణాను నగరంలో పెంచడమే ఇందుకు పరిష్కారమని రవాణా, పర్యావరణ రంగ నిపుణులు అంటున్నారు.

**ఇలా చేస్తే మరింత మేలు :** అర్బన్ హీట్ ఐలాండ్స్ ప్రభావం తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా కూల్‌రూఫ్ (ఇంటిపై పెయింటింగ్) పాలసీని తీసుకొచ్చింది. హైదరాబాద్‌లోని ఇళ్లపై కూల్‌రూఫ్స్ ఉంటే ఇంట్లో చల్లగా ఉండటమే కాదు అర్బన్ హీట్ ఐలాండ్ ప్రభావం ఉండదని నిపుణులు చెబుతున్నారు.

# హరీశ్ రావుకు పితృవియోగం.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం



పార్టీ సీనియర్ నేత హరీశ్ రావుతండ్రి, తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌సంతాపం తెలిపారు. తన బావతో (కేసీఆర్ 7వ సోదరి, అక్క లక్ష్మీ గారి భర్త) తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. హైదరాబాద్: పార్టీ సీనియర్ నేత హరీశ్ రావ తండ్రి, తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆంసంతాపం తెలిపారు. తన బావతో (కేసీఆర్ 7వ సోదరి, అక్క లక్ష్మీ గారి భర్త) తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మరికాసేపట్లో కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించి, తన సోదరిని, కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు.

# జగిత్యాల ఎస్సీ గురుకుల అగ్రికల్చర్ కాలేజీ మూసివేత!




జగిత్యాల జిల్లా కోరుట్లలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీకి చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ కాలేజీని మూసివేసేందుకు రంగం సిద్ధమైనట్టు తెలుస్తున్నది. ఇందుకు అధికారుల తీరుపైనే అనుమానాలుఈ ఏడాది ఇప్పటికీ ప్రారంభంకాని అడ్మిషన్లుగతేడాదిలోనూ నిర్దేశిత సంఖ్యకంటే తక్కువేజగిత్యాల జిల్లా కోరుట్లలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీకి చెందిన బీఎస్సీ అగ్రికల్చర్ కాలేజీనిమూసివేసేందుకు రంగం సిద్ధమైనట్టు తెలుస్తున్నది. ఉన్నతాధికారుల తీరు ఈ అనుమానాలను మరింత పెంచుతున్నది. కాలేజీలో అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టకపోవడం, మిగిలిన సీట్లను భర్తీ చేయకపోవడం అందుకు బలాన్ని చేకూర్చుతున్నాయి. ఎస్సీ గురుకుల సొసైటీ పరిధిలో కోరుట్లలో బీఎస్సీ అగ్రికల్చర్ బాలికల కాలేజీని ఏర్పాటుచేసి 2023–24 నుంచి అడ్మిషన్లు ప్రారంభించారు.తొలి ఏడాది 50సీట్లను భర్తీచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గతేడాది కాలేజీలో 50 సీట్లకుగాను కేవలం 34సీట్లను మాత్రమే భర్తీ చేశారు. మిగిలిన సీట్ల కోసం అనేక మంది విద్యార్థినులు దరఖాస్తు చేసుకున్నారు. అయినప్పటికీ సొసైటీ ఉన్నతాధికారులు మాత్రం సీట్లను భర్తీ చేయలేదు. ఇక ఈ ఏడాది అడ్మిషన్ల ప్రక్రియ ఇప్పటికీ ప్రారంభమే కాలేదు. ఇదిలా ఉండగా, ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం సొసైటీ పరిధిలోని పలు గురుకుల కాలేజీలను రద్దు చేయడంతోపాటు మరికొన్ని కాలేజీలను విలీనం చేసింది. డిగ్రీ కాలేజీల కుదింపునకు చర్యలు చేపట్టడం గమనార్హం.29 వరకు బీసీ గురుకుల కాలేజీల్లో దరఖాస్తులుహాత్మా జ్యోతిబాఫూలే గురుకుల విద్యాసంస్థల సొసైటీ పరిధిలోని అగ్రికల్చర్ గురుకుల కాలేజీల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ మేరకు సొసైటీ కార్యదర్శి సైదులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీఎస్సీ హానర్స్ అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశం పొందే విద్యార్థులు 29లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు

# పంచాయతీ కార్యదర్శి ఆత్మహత్య



పంచాయతీ కార్యదర్శి ఉరేసుకొని ఆత్మహత్యచేసుకున్న ఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేర కు.. అడ్డాకుల మండలానికి చెందిన రాజశ్రీ(39)కి నారాయణపేటకు చెందిన శ్యాం సుందర్‌తో వివాహం కాగా.. పంచాయతీ కార్యదర్శి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేర కు.. అడ్డాకుల మండలానికి చెందిన రాజశ్రీ(39)కి నారాయణపేటకు చెందిన శ్యాం సుందర్‌తో వివాహం కాగా.. వీరికి ఇద్దరు సంతానం. మిడ్జిల్ మండలం వెలుగొమ్ము ల గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తూ జడ్చర్ల వెంకటేశ్వరకాలనీలో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నది.సోమవారం ఇద్దరు పిల్లలను పాఠశాలకు పంపించిన రాజశ్రీ తర్వాత ఇంట్లోనే చీర తో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. సాయంత్రం పాఠశాల నుంచి వచ్చిన పిల్లలు తలుపులు మూసి ఉండటాన్ని గుర్తించారు. వెంటనే ఇంటి యజమానికి విషయం తెలియజేయగా.. వచ్చి కిటికీలో నుంచి చూశారు. రాజశ్రీ ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించిన ఆయన వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై మల్లేశ్ ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు.

# ఏపీఎస్‌ఆర్‌టీసీలో ఆ అధికారులకు పదోన్నతులు

**ఆరుగురు అధికారులకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగా పదోన్నతి**

**ఇప్పటివరకు ఇన్‌ఛార్జి ఈడీలుగా ఉన్న అధికారులకే ప్రమోషన్లు**

**విజయవాడ, కడప, నెల్లూరు జోన్ల ఈడీలకు పదోన్నతి ఖరారు**

**మరో 15 మంది సీనియర్ స్కేల్ అధికారులకు ఆర్‌ఎంలుగా ప్రమోషన్**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)లో పలువురు ఉన్నతాధికారులకు పదోన్నతులు లభించాయి. రీజనల్ మేనేజర్ (ఆర్ఎం) హోదాలో పనిచేస్తున్న ఆరుగురు అధికారులను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (ఈడీలు)గా ప్రమోట్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు వీరంతా ఇన్‌ఛార్జి ఈడీలుగా బాధ్యతలు నిర్వర్తిస్తుండగా, తాజా ఉత్తర్వులతో వారికి పూర్తిస్థాయి ఈడీలుగా పదోన్నతి కల్పించారు.పదోన్నతి పొందిన అధికారులలో జి. విజయరత్నం (విజయవాడ జోన్), జీవీ రవివర్మ (పరిపాలన), టి. చెంగల్‌రెడ్డి (ఇంజినీరింగ్) ఉన్నారు. వీరితో పాటు పి. చంద్రశేఖర్ (కడప జోన్), ఎ. అప్పలరాజు (ఆపరేషన్స్), జి. నాగేంద్రప్రసాద్ (నెల్లూరు జోన్)లకు కూడా ఈడీలుగా ప్రమోషన్ కల్పించారు.ఇదే క్రమంలో మరో 15 మంది సీనియర్ స్కేల్ కేడర్ అధికారులకు కూడా పదోన్నతులు కల్పించారు. వీరిని స్పెషల్ స్కేల్ సర్వీస్ (ఆర్ఎం) కేడర్‌కు ప్రమోట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ పదోన్నతుల ద్వారా ఆర్టీసీలోని కీలక విభాగాల్లో పరిపాలన మరింత పటిష్ఠం కానుందని భావిస్తున్నారు.

# నిర్జలీకరణ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..
# వెంటనే ఈ అలవాట్లకు గుడ్ బై చెప్పండి..







చాలా సార్లు మనం తినే ఆహారం పట్ల శ్రద్ధ చూపము. దీనివల్ల శరీరం నిర్జలీకరణ సమస్య బారిన పడుతుంది. ఈ సమయంలో తలతిరుగడం, బలహీనత వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ఇది ఎక్కువగా శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు జరుగుతుంది. కనుక శరీరంలో నిర్జలీకరణ సమస్య రాకుండా ఉండటానికి పొరపాటున కూడా కొన్ని రకాల ఆహార పదార్థాలను తినొద్దు. ఎందకంటే కొన్నిరకాల ఆహార పదార్థాలను ఎందుకు తినొద్దో తెలుసుకుందాం. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది. వేసవి కాలంలో మాత్రమే కాదు ఒకొక్కసారి వివిధ కారణాల వలన శరీరంలో నీటి లోపం ఏర్పడడం సర్వసాధారణం. వేసవిలో చెమట ద్వారా శరీరం నుంచి నీరు బయటకు విసర్జింపబడుతుందని సీనియర్ వైద్యుడు డాక్టర్ కమల్‌జిత్ సింగ్ కైంత్ అన్నారు. శరీర ఉష్ణోగ్రతను నియంత్రించడానికి తగినంత నీరు అవసరం. అయితే శరీరంలో నీటి కొరత ఏర్పడినప్పుడు నిర్జలీకరణ ప్రమాదం పెరుగుతుంది. అయితే శరీరంలో నీటి లోపం కలిగించే కొన్ని ఆహార పదార్థాలు ఉన్నాయని మీకు తెలుసా వీటిని వేసవి కాలంలో మాత్రమే కాదు.. ఏ కాలంలోనైనా సరే ఈ ఆహార పదార్థాలను అధిక మొత్తంలో తిన్నా.. తాగినా అనేక ఇబ్బందులను ఎదుర్కొనాల్సి ఉంటుంది.

వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. వేసవిలో కారంగా ఉండే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో అదనపు నూనె ఉండటం వల్ల పదే పదే దాహం వేస్తుంది . కాప్సైసిన్ కూడా కారంలో ఉండే పదార్థాలలో ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. ఇది మీకు డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది.

వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. వాస్తవానికి డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. అయినప్పటికీ వేసవిలో లేదా ఇతర సమయాల్లో కూడా అధిక మొత్తంలో తీసుకోవద్దు. ఎందుకంటే వీటి స్వభావంచాలా వేడిగా ఉంటుంది, దీని కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది . శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది. చాలా మంది కాఫీని ఇష్టపడతారు ఎందుకంటే ఇది అలసట ,బద్ధకాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే ఈ కాఫీని ఎక్కువగా తాగడం వలన శరీరంలో నిర్జలీకరణం ఏర్పడుతుంది. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. అజీర్ణ సమస్యకు కూడా కారణమవుతుంది.

కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది. కొంత మంది దాహార్తిని తీర్చుకునేందుకు వేసవి కాలంలో అధిక మొత్తంలో శీతల పానీయాలు తీసుకుంటారు ఎందుకంటే ఈ శీతల పానీయాలు శరీరాన్ని చల్లబరుస్తాయి. అయితే వాటిలో చాలా చక్కెర ఉంటుంది. అందువలన ఈ శీతల పానీయాలను ఎంత తాగినా దాహం కలుగుతూనే ఉంటుంది. అంతేకాదు వీటిని తాగడం వలన శరీరంలో నీటి కొరత ఏర్పడుతుంది.

బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్థాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి. బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి వేయించిన ఆహారాలు వేసవిలో తినకూడదు. ఎందుకంటే ఇవి నూనె అధికంగా ఉండే ఆహారాలు. అంతేకాదు వీటిల్లో అధిక ఉప్పు కంటెంట్ కలిగి ఉంటుంది. దీని కారణంగా బర్గర్లు, సమోసాలు , ఫ్రెంచ్ ఫ్రైస్ వంటి ఆహార పదార్థాలను తినడం వలన నిర్జలీకరణ సమస్యను పెంచుతాయి.

## ఈ తప్పులు చేస్తున్నారా..? అయితే, మీ ఎముకలు గుల్లయినట్లే.. ఇక ముమ్ముందు కష్టమే..

ఎముకలను జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనంగా ఉన్నప్పుడు, అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. చిన్న చిన్న అలవాట్లు మీ ఎముకలను బలహీనంగా మారుస్తాయి.. దీంతోపాటు పలు సమస్యలు కూడా వస్తాయి.. అటువంటి పరిస్థితిలో, ఎముకలు బలహీనంగా మారితే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..? మీ ఎముకలను ఎలా బలంగా ఉంచుకోవాలి..? అనే విషయాలను తెలుసుకోండి.. ఎముకలు మన శరీరానికి ముఖ్యమైన ఆధారము.. దృఢంగా ఉండే ఎముకలు శరీరానికి నిర్మాణం, మద్దతు, చలనశీలతను అందిస్తాయి.. శరీరంలోని ఇతర అవయవాలను రక్షిస్తాయి.. అందుకే మన ఆరోగ్యానికి నిజమైన ఆధారం మన ఎముకలే. బలమైన ఎముకలు మనల్ని ఎక్కువ కాలం చురుగ్గా ఆరోగ్యంగా ఉంచుతాయి.. కానీ నేటి బిజీ జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, తప్పుడు అలవాట్ల కారణంగా, ఎముకలు మరింత బలహీనంగా మారుతున్నాయి. అది పెరిగే వరకు మనం సమస్యను విస్మరిస్తాము. అటువంటి పరిస్థితిలో, ఎముక బలహీనతను గుర్తించడం %-% తప్పులను నివారించడం చాలా ముఖ్యం.. ఎముకలు బలహీనపడటానికి గల కారణాలు ఏమిటి..? దాని లక్షణాలు ఏమిటి..? నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకుందాం. ఎముకలు బలహీనపడటానికి అనేక కారణాలు ఉండవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు..

### ఎముకలు బలహీనంగా మారడానికి కారణాలేమిటి

సర్వోదయ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్ విభాగానికి చెందిన డాక్టర్ ఆంచల్ ఉప్పల్ మాట్లాడుతూ.. చాలా మందికి ఆరోగ్యం.. ఇతర అంశాల గురించి తెలుసు.. కానీ ఎముకల గురించి అంతగా పట్టించుకోరు.. చిన్న చిన్న తప్పుల వల్ల ఎముకలు బలహీనపడటం ప్రారంభిస్తాయి. ఎముకలు, కీళ్లలో నిరంతరం నొప్పి ఉంటే, అది అనేక సమస్యలకు సంకేతం కావచ్చు. కాల్షియం విటమిన్ డి లోపం ఎముకలను బలోపేతం చేయడానికి ముఖ్యమైన పోషకాలు కాల్షియం, విటమిన్ డి. మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, ఆకుపచ్చ కూరగాయలు, బాదం వంటి ఆహారాలు లేకపోతే, మీ ఎముకలు క్రమంగా బలహీనపడటం ప్రారంభిస్తాయి. సూర్యరశ్మి లేకపోవడం వల్ల విటమిన్ డి లోపం సంభవిస్తుంది. దీని కారణంగా శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేకపోతుంది. జంక్ ఫుడ్ కూల్ డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలలో జంక్ ఫుడ్ పట్ల క్రేజ్ బాగా పెరిగింది. శీతల పానీయాలలో ఫాస్ఫోరిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో కాల్షియం లోపానికి కారణమవుతుంది. దీనితో పాటు, అధిక ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారం కూడా ఎముకలకు శత్రువులుగా మారుతాయి. శారీరక శ్రమ లేకపోవడం ఢిల్లీలోని ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ పులీన్ కుమార్ వివరిస్తూ.. రోజంతా కూర్చునే లేదా చాలా తక్కువగా కదిలే వ్యక్తుల ఎముకలు ప్రభావితమవుతాయి. వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా ఎముకలు బలంగా మారుతాయి. ముఖ్యంగా వెయిట్ లిఫ్టింగ్ వ్యాయామాలు ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. సోమరి జీవితాన్ని గడిపే వ్యక్తులకు ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడటం) ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం మద్యపాన వ్యసనం ధూమపానం మద్యం సేవించడం ఊపిరితిత్తులు, కాలేయానికి మాత్రమే కాకుండా, ఎముకలకు కూడా ప్రమాదకరం. ధూమపానం ఎముక కణాలను బలహీనపరుస్తుంది. ఎముక సాంద్రతను తగ్గిస్తుంది. మరోవైపు,



మద్యం శరీరంలోని పోషకాల శోషణను ప్రభావితం చేస్తుంది. వయస్సు హార్మోన్లలో మార్పులు స్త్రీలలో రుతువిరతి తర్వాత ఎముక బలహీనత ఒక సాధారణ సమస్య. వయస్సు పెరిగే కొద్దీ శరీరంలో హార్మోన్ల మార్పులు సంభవిస్తాయి. దీని వలన ఎముకల సాంద్రత తగ్గుతుంది. పురుషులలో కూడా, వయస్సు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనపడటం ప్రారంభమవుతుంది. ఎముకలు బలహీనపడటం లక్షణాలు ఏమిటి ఎటువంటి కారణం లేకుండా కీళ్లలో నొప్పి, వీపు లేదా నడుములో నిరంతరం నొప్పి, ఎత్తు క్రమంగా తగ్గడం, చిన్న గాయాలలో కూడా ఎముకలు విరగడం, త్వరగా అలసిపోయినట్లు అనిపించడం, శరీరం వంగిపోయినట్లు అనిపించడం వంటివి ఉంటాయని డాక్టర్ ఆంచల్ ఉప్పల్ తెలిపారు.. ఎముకలను బలోపేతం చేయడానికి మార్గాలు ప్రతిరోజూ కనీసం 15-20 నిమిషాలు ఎండలో కూర్చోండి. కాల్షియం విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తినండి రోజులో కొద్దిసేపు నడవండి లేదా తేలికపాటి వ్యాయామం చేయండి. ధూమపానం మద్యం నుండి దూరంగా ఉండండి మీ వైద్యుడు సూచించిన విధంగా ఎముక సాంద్రత పరీక్షలను క్రమానుగతంగా చేయించుకోండి.

# నల్లగా ఉన్నాయని తీసిపారేయకండి..
# సర్వరోగ నివారిణి.. లాభాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. వంటగదిలో మన ఆరోగ్యానికి సంబంధించిన అనేక ఔషధ సుగంధ ద్రవ్యాలు దాగి ఉన్నాయి.. అలాంటి ఒక ఔషధ నిధి పిప్పలి (పిప్పళు ‌)).. ఇది ఎన్నో ఆరోగ్య సమస్యలను నివారించడంలో ప్రయోజనకరంగా ఉండే అద్భుతమైన ఆయుర్వేద ఔషధం అని నిపుణులు చెబుతున్నారు. పిప్పలి.. దీన్ని మనం తెలుగులో పిప్పళ్లు అని కూడా పిలుస్తాం.. ఇంకా పిప్పళ్లని ఆంగ్లంలో లాంగ్ పెప్పర్ అంటారు.. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పిప్పళ్లను సూపర్ ఫుడ్‌గా పేర్కొంటారు.. ఆయుర్వేదంలో పిప్పళ్లను అనేక రోగాలకు దివ్యౌషధంగా ఉపయోగిస్తుంటారు. అస్తమా, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై పిప్పలి అద్భుతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం, శ్లేష్మాన్ని తొలగించడంలో సహాయపడుతుంది. దీనికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నందున, ఇది నొప్పి నివారిణిగా పనిచేస్తుంది.. కీళ్ల నొప్పులు, వాపులను తగ్గించడంలో సహాయపడుతుంది. పిప్పళ్లను చరక సంహితలో ఒక ముఖ్యమైన ఔషధంగా వర్ణించారు.. దీనిని అనేక వ్యాధులలో ఉపయోగిస్తారు.

### పిప్పలి ప్రయోజనాలు

పిప్పళ్లు దగ్గు, శ్వాసకోశ వ్యాధులు, జీర్ణ సంబంధిత సమస్యలకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటాయి.. సుశ్రుత సంహితలో, దీనిని దహన్ ఉపకర్ణ అని పిలుస్తారు.. అంటే చర్మ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడే ఔషధం. వాస్తవానికి, ఇది రక్తాన్ని శుభ్రపరుస్తుంది.. మొటిమలు, మొటిమలు, దురద వంటి సమస్యలను తొలగిస్తుంది.

### సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు

ఆయుర్వేదం ప్రకారం.. పిప్పళ్లు.. పైపెరేసి కుటుంబానికి చెందిన పుష్పించే తీగ, దీని పండ్ల కోసం పెంచుతారు. దీనిని సాధారణంగా ఎండబెట్టి సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. పొడవాటి మిరియాలు దాని దగ్గరి బంధువు పైపర్ నిగ్రమ్ కంటే రుచిగా ఉంటాయి.. కానీ తియ్యగా.. తక్కువ ఘాటుగా ఉంటాయి.. ఇది మనకు నలుపు, ఆకుపచ్చ, తెలుపు మిరియాలను ఇస్తుంది. ఇది జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది.. దాని శోథ నిరోధక లక్షణాల కారణంగా మంటను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది.

### గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలి..

దీనిని రోగనిరోధక శక్తిని పెంచేది అని కూడా అంటారు. ఇది జీర్ణవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థను నియంత్రణలో ఉంచుతుంది. దీని స్వభావం వేడిగా ఉంటుంది.. అందుకే గర్భిణీ స్త్రీలు దీనిని నివారించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.. ఆయుర్వేదం ప్రకారం, పిప్పలి ఉబ్బసం, బ్రోన్కైటిస్, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారిపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతుంది. ఇది కఫం శ్లేష్మం తొలగించడంలో సహాయపడుతుంది.

### ఎలా తినాలి?

పిప్పలి జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇది మూత్రపిండాల ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది.. మూత్ర వ్యాధులను కూడా నయం చేస్తుంది. సాధారణంగా, దీనిని చాలా వంటకాల్లో ఉపయోగిస్తారు. 1/4 నుంచి 1/2 టీస్పూన్ తేనె లేదా వేడి నీటితో తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది.. అయితే.. దగ్గు జలుబు సమయంలో మింగడంలో ఇబ్బంది ఉంటే, నీటిలో వేసి మరిగించి త్రాగడం కూడా ప్రయోజనకరంగా ఉంటుందని చెబుతారు. ఇది కూడా సాధ్యం కాకపోతే, వైద్యుడి సలహా మేరకు, మీరు దానిని క్యాప్సూల్ టాబ్లెట్ రూపంలో ఉపయోగించవచ్చు.

## చేప గుడ్లు తింటున్నారా..?
## అయితే, మీ శరీరంలో జరిగేది ఇదే..!



నాన్ వెజ్ ప్రియులు చికెన్, మటన్‌తో పాటు చేపలు కూడా ఎక్కువగా తింటూ ఉంటారు. అలాగే, చేపలతో పాటు వాటి గుడ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. కానీ, చేప గుడ్లను తరచూ తినటం వల్ల శరీరంలో కలిగే మార్పులు, ఆరోగ్య ప్రయోజనాలేంటో ఎప్పుడైనా ఆలోచించారా..? పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ఈ చేప గుడ్లలో ప్రధానంగా మెగ్నీషియం, ఫాస్ఫరస్, విటమిన్ డి, కాల్షియం ఉంటాయి. చేప గుడ్లు తినే అలవాటు కూడా చాలామందిలో ఉంటుంది. ఈ గుడ్లలో పోషకాలు ఉంటాయి. పొటాషియం కలిగి ఉంటుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. అయితే లోబీపీతో బాధపడేవారు తీసుకోకూడదని నిపుణులు చెబుతున్నారు. అలాగే, గుండె ఆరోగ్యానికి కూడా చేప గుడ్లు ఎంతో ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. తరచూ చేప గుడ్లు తినటం వల్ల గుండె ప్రమాదాలు దరి చేరకుండా తప్పిస్తాయి. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్ మెదడు పనితీరును మెరుగు చేస్తుంది. అంతేకాదు చేప గుడ్ల వల్ల కంటి ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇవి కొన్ని రకాల క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతాయి. చేప గుడ్లలోశరీరానికి అవసరమైన న్యూట్రిషన్లు, బి 12, డి, ఎ తదితర విటమిన్లు, మినరల్స్, ఒమేగా ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. మతిమరపు సమస్య ఉన్నవారు, అల్జీమర్స్ పేషెంట్లు కూడా క్రమం తప్పకుండా చేప గుడ్లను తినటం వల్ల మంచి ఫలితం ఉంటుంది. చేప గుడ్లలో లభించే విటమిన్ ఏ కంటి చూపు మెరుగుపరచడంలో సాయపడుతుంది. చేపలు, వాటి గుడ్లు తినటం వల్ల రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగి రక్తం శుద్ధి చేస్తుంది. రక్తహీనతతో బాధపడే వారికి చేపగుడ్లు బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. రెగ్యులర్‌గా చేప గుడ్లు తింటే బీపీ సమస్య తగ్గుతుంది. చేప గుడ్లలో ఉండే విటమిన్ డి తో ఎముకలు, దంతాలను దృఢంగా మారతాయి. చేప గుడ్లు చర్మ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. వీటితో చర్మానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. వృద్ధాప్యాన్ని దూరం చేస్తుంది. శరీరానికి అవసరమైన పాళ్లలో అయోడిన్ ఉంటుంది. హార్మోన్ బ్యాలెన్స్‌కి, జీర్ణక్రియకు ఇది ఉపయోగపడుతుంది. కండరాల ఎదుగుదలకు చేపగుడ్లు ఉపయోగపడతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది ఈ కూరగాయ బెస్ట్ ఇమ్యూనిటీ బూస్టర్.. తరచూ తింటే ఇలాంటి సమస్యలన్నీ తరచూ కలలో పాములు కనిపిస్తున్నాయా..? ఏం జరుగుతుందో తెలిస్తే.. తమషా కాదు..! సర్వ రోగాలకు దివ్యౌషధం ఈ ఆకు.. ప్రయోజనాలు తెలిస్తే.. మరో హనీమూన్ జంట మిస్సింగ్..13 రోజులైనా దొరకని ఆచూకీ.ఏం జరిగిందంటే ఆరోగ్య నిపుణులు, ఇతర అధ్యాయనాల ద్వారా అందిన సమాచారం మేరకు ఈ వివరాలు అందిస్తున్నాం.. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా సందేహాలు,సమస్యలు ఉన్నా వైద్యులను సంప్రదించడమే మంచిదని గమనించగలరు.

## రాత్రిపూట 'డార్క్ చాక్లెట్' తింటే మంచిదేనా

### అధ్యయనాలు ఏం చెప్తున్నాయంటే!

### డార్క్ చాక్లెట్‌తో ఆరోగ్య ప్రయోజనాలు

### రాత్రిపూట తినడం మంచిదా, కాదా?



చాక్లెట్లను చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ చాలా ఇష్టంగా తింటారు. అన్ని రకాల చాక్లెట్స్‌తో పోలిస్తే, డార్క్ చాక్లెట్ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వీటి వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటం, మధుమేహం నియంత్రణ, రక్తపోటు తగ్గడం, మెదడు పనితీరు మెరుగుపడటం, ఒత్తిడి తగ్గడం వంటి ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొంటున్నారు.ఇది చర్మ సంరక్షణకు కూడా సహాయపడుతుందని నిపుణులు తెలియజేస్తున్నారు. ఇందులో ఫ్లేవనాయిడ్లు శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించి, అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయని వివరిస్తున్నారు. మరోవైపు వీటి వల్ల ఆరోగ్య ప్రయోజనాలతో పాటు నష్టాలు కూడా ఉన్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**యాంటీఆక్సిడెంట్లు :** డార్క్ చాక్లెట్ ఫ్లేవనాయిడ్లు అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి వాపు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుందని అంటున్నారు. అంతేకాకుండా రాత్రిపూట శరీర కణాల పునరుద్ధరణకు తోడ్పడతాయని వివరిస్తున్నారు. డార్క్ చాక్లెట్ అలసటను తగ్గించడంలో సహాయపడతాయని, మెదడు ఆరోగ్యం, జీవన నాణ్యతలో మెరుగుదలకు దారితీస్తుందని నడుస్తున్నప్పుడు కాళ్లలో నొప్పి - అయితే మీలో 'ఆ సమస్య' ఉండొచ్చంటున్న వైద్యులు!

**మెరుగైన మానసిక స్థితి :** డార్క్ చాక్లెట్ 'ఫీల్-గుడ్' రసాయనాలైన సెరోటోనిన్, ఎండార్ఫిన్ల ఉత్పత్తిని ప్రేరేపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇవి మెదడును ప్రశాంతంగా ఉండటానికి సహాయపడుతుందని అంటున్నారు. అంతేకాకుండా ఇందులో ఉండే పాలీఫెనాల్స్ అనేవి కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయని, దీంతో ఒత్తిడి తగ్గి ప్రశాంతంగా ఉండొచ్చని పేర్కొంటున్నారు.

**నిద్రకు భంగం :** డార్క్ చాక్లెట్‌లో సహజంగా కెఫిన్, థియోబ్రోమిన్ అనే ఉద్దీపనలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కెఫిన్‌కు సున్నితత్వం ఉన్నవారు పడుకునే ముందు ఇవి తింటే ఆలస్యంగా నిద్ర పట్టడం లేదా నిద్ర నాణ్యత తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అందుకే డార్క్ చాక్లెట్‌ను అతిగా తినకుండా దీని ప్రయోజనాలను ఆస్వాదించడానికి మితంగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

**జీర్ణ సమస్యలు :** కొంతమందికి కడుపులో యాసిడ్ రిఫ్లక్స్ లేదా గుండెల్లో మంటను ప్రేరేపించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నిద్ర పోవడానికి ముందు ఇవి తింటే ఇలాంటి సమస్యలు రావొచ్చని హెచ్చరిస్తున్నారు. చాక్లెట్‌ను భోజనం తర్వాత తీసుకోవడం వల్ల అన్నవాహిక సమస్యలున్న రోగుల్లో యాసిడ్ ఎక్స్‌పోజర్ గణనీయంగా పెరిగిందని అధ్యయనం పేర్కొంది.

**తీపి తినాలనే కోరిక :** డార్క్ చాక్లెట్‌లో మిల్క్ చాక్లెట్ కంటే తక్కువ చక్కెర ఉన్నప్పటికీ, అది తీపి కోరికలను ప్రేరేపిస్తుందని నిపుణులు వివరిస్తున్నారు. దీన్ని రాత్రి సమయంలో అధికంగా తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు, బరువు పెరగడానికి దారి తీస్తాయని చెబుతున్నారు. ఉదయం లేదా సాయంత్రం/రాత్రి చాక్లెట్ తినడం వల్ల శక్తి సమతుల్యత భిన్నంగా ప్రభావితమవుతుంది. శక్తి తీసుకోవడంలో మార్పులు, ఉపరితల ఆక్సీకరణ, మైక్రోబయోటా, సిర్కాడియన్-సంబంధిత వేరియబుల్స్ కారణంగా శరీర బరువుపై ప్రభావం చూపుతుందని ప్రచురించింది.రాత్రిపూట డార్క్ చాక్లెట్ తినాలనుకుంటే తక్కువ మొత్తంలో, నిద్రవేళకు కనీసం 1-2 గంటల ముందు తినడం మంచిదని నిపుణులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో 70 శాతం అంతకంటే ఎక్కువ కోకో కంటెంట్ ఉన్న డార్క్ చాక్లెట్‌ను మితంగా తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఎందుకంటే ఇందులో ఆరోగ్యకరమైన ఫ్లేవనాయిడ్లు ఎక్కువగా ఉండి, చక్కెర తక్కువగా ఉంటుందని తెలియజేస్తున్నారు. అంతేకాకుండా, నిద్ర భంగం కలగకుండా ప్రశాంతత, మానసిక స్థితిని పెంచే ప్రయోజనాలను ఆస్వాదించవచ్చని సలహా ఇస్తున్నారు. ఒకవేళ మీకు నిద్ర సమస్యలు లేదా కెఫిన్ సున్నితత్వం ఉంటే, రాత్రిపూట డార్క్ చాక్లెట్ తినకపోవడమే మంచిదని సిఫార్సు చేస్తున్నారు.

# 49 శాతానికి ఎఫ్‌డీఐలు.. విదేశీ గుప్పిట్లోకి సర్కార్ బ్యాంకులు!

**49 శాతానికి ఎఫ్‌డీఐ పరిమితి పెంచే యోచనలో కేంద్ర ప్రభుత్వం**

**ప్రస్తుతం 20 శాతానికే పరిమితం**

**పరదేశీల పెత్తనంపై ఆందోళన**

ఇప్పటికే దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల సంఖ్యను విలీనాల పేరిట తగ్గించేసిన మోదీ సర్కారు.. ఇక ఆ మిగిలిన బ్యాంకుల్లో తమ వాటాలనూ కుదించాలని చూస్తున్నది. ఇప్పటికే దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల ఇక ఆ మిగిలిన బ్యాంకుల్లో తమ వాటాలనూ కుదించాలని చూస్తున్నది. దాదాపు గడిచిన 12 ఏండ్లలో ఎన్నో ప్రభుత్వ బ్యాంకులుకనుమరుగయ్యే నిర్ణయాలు తీసుకున్న కేంద్ర ప్రభుత్వం.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం దిశగా పావులు కదుపుతున్నట్టు తెలుస్తున్నది మరి. ఇందులో భాగంగానే సర్కారీ బ్యాంకుల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకున్న పరిమితిని ఏకంగా 49 శాతానికి పెంచే వీలున్నట్టు సమాచారం. ఇప్పుడున్న దానితో పోల్చితే ఇది రెట్టింపునకుపైగా కావడం గమనార్హం. ప్రస్తుతం 20 శాతానికి మించి ప్రభుత్వ బ్యాంకుల్లో విదేశీ పెట్టుబడులు ఉండరాదన్నది నిబంధన.ఖఆర్బీఐతో చర్చలు..ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఎఫ్‌డీఐ పరిమితిని పెద్ద ఎత్తున పెంచడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ)తో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ చర్చలు జరుపుతున్నదని విశ్వసనీయ సమాచారం. నిజానికి మొదట్నుంచీ దేశంలో ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉనికిని ప్రశ్నార్థకం చేసేలాగే మోదీ సర్కారు ముందుకెళ్తున్నది. ఇప్పటికే ఐడీబీఐ బ్యాంక్‌ను ప్రైవేటీకరణ వైపునకు తీసుకెళ్లగా, ఎస్బీఐ అనుబంధ బ్యాంకులతోపాటు, భారతీయ మహిళా బ్యాంకును విలీనం చేసేసింది. మిగతా బ్యాంకులనూ ఆయా బ్యాంకుల్లో కలిపేసింది. నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి కాకముందు దేశంలో 27 ప్రభుత్వ బ్యాంకులుండేవి. ఇప్పుడవి 12కు పడిపోయాయి. వీటిని కూడా విలీనం చేయాలని ప్రయత్నిస్తున్నారు.




సంస్థలకు ప్రభుత్వ బ్యాంకుల వాటాలనుఅమ్మేయోచన చేస్తున్నారు. ఆర్బీఐఆమోదంలభిస్తేచాలా బ్యాంకులువిదేశీగుప్పిట్లోకివెళ్లడం ఖాయమే నన్నఅభిప్రాయాలువినిపిస్తు న్నాయి .ప్రైవేట్‌బ్యాంకు ల్లోదేశంలోని ఆయా ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో ఇప్పటికే వ లు వి దే శీ క ం పె నీ లు మె జా రి టీ వాటాలను హస్తగతం చేసుకున్నాయి. ఇటీవలేఆర్బీఎల్‌బ్యాంక్‌లో దుబాయ్ కి చెందిన ఎమిరేట్స్ ఎన్‌బీడీ 3 బిలియన్‌డాలర్లతో60శాతం వాటాను సొంతం చేసుకున్నది. అలాగే యెస్ బ్యాంక్‌లోజపాన్‌ఆధారిత సుమిటొమో మిట్సు బ్యాంకింగ్ కార్ప్ 1.6 బిలియన్‌డాలర్లతో20శాతం వాటాను దక్కించుకున్నది. ఆ తర్వాత మరో 4.99శాతంవాటానూచేజిక్కిం చుకున్నది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వ రంగ బ్యాంకులపైనా విదేశీ సంస్థాగత మదుపరుల కన్ను పడుతున్నది. దీనికి తగ్గట్టే కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉంటుండటం అటు బ్యాంకింగ్ పరిశ్రమను, ఇటు ఆర్థికరంగ నిపుణులను ఒకింత కలవరపాటుకు గురిచేస్తున్నదిప్పుడు. ప్రస్తుతం ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో విదేశీ పెట్టుబడులకున్న గరిష్ఠ పరిమితి 74 శాతంగా ఉన్నది.ఇదీ సంగతి..ప్రభుత్వ బ్యాంకుల్లో విదేశీ పెట్టుబడులకున్న పరిమితిని 49 శాతానికి పెంచినా.. ప్రభుత్వ వాటాను 51 శాతంగా అలాగే ఉంచాలని కేంద్రం భావిస్తున్నది. అయితే పెరిగే విదేశీ రంగంలోనైనాప్రభుత్వసంస్థలు సేవా దృక్పథంతో పనిచేస్తుంటాయని, అయితేప్రైవేటీకరణ..సంస్థపనితీరునువ్యాపారపరంగా మార్చేస్తుందని నిపుణులు చెప్తున్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో ప్రభుత్వ బ్యాంకుల సేవలు అట్టడుగు ప్రజలు, గ్రామీణ ప్రాంత వాసుల అవసరాలకు అనుగుణంగా ఉంటాయని, విదేశీ సంస్థల వాటాలు పెరిగితే ఈ ఆశయానికి దెబ్బేనని హెచ్చరిస్తున్నారు. మొత్తానికి సర్కారీ బ్యాంకుల ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం తీరు మారకపోతే.. పేద, మధ్యతరగతి ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మున్ముందు ఖరీదెక్కడం ఖాయమేనన్న అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతుండటం గమనార్హం.ప్రస్తుతం దేశంలో 12 ప్రభుత్వ రంగ బ్యాంకులున్నాయి. యూకో బ్యాంక్ మినహా మిగతా అన్ని సర్కారీ బ్యాంకుల్లో విదేశీ సంస్థలకు వాటాలు.స్టాక్ ఎక్స్ఛేంజీల వివరాల ప్రకారం కెనరా బ్యాంక్‌లో అత్యధికంగా 11.90 శాతం విదేశీ కంపెనీలకు వాటా. అత్యల్పంగా పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్‌లో 0.2 శాతం.ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐలో సుమారు 10 శాతం వాటా విదేశీ కంపెనీలదే. కేంద్ర ప్రభుత్వానికి ఇందులో ఉన్నది 55.50 శాతం వాటానే.ఈ ఏడాది మార్చి నాటికి సర్కారీ బ్యాంకులన్నింటి ఆస్తుల విలువ రూ.171 లక్షల కోట్లు. భారతీయ బ్యాంకింగ్ రంగ ఆస్తుల్లో ఇది 55 శాతానికి సమానం.

# సూచీలకు ఫెడ్ అంచనాల కిక్కు.. భారీగా లాభపడిన స్టాక్ మార్కెట్లు




దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ రివ్వున ఎగిశాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు ఊహించినదానికంటే తక్కువ స్థాయిలో నమోదుకావడంతో ఈ ఏడాది ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం మదుపరుల్లో ఉత్సాహన్ని నింపింది. దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ రివ్వున ఎగిశాయి. అమెరికా ద్రవ్యోల్బణ గణాంకాలు ఊహించినదానికంటే తక్కువ స్థాయిలో నమోదుకావడంతో ఈ ఏడాది ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం మదుపరుల్లో ఉత్సాహన్ని నింపింది. ఫలితంగా కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో ఇరు సూచీలు భారీగా లాభపడ్డాయి. ఇంట్రాడేలో 700 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు మార్కెట్ ముగిసే సమయానికి 566.96 పాయింట్లు లాభపడి 84,778.84 వద్ద స్థిరపడింది.మరో సూచీ నిఫ్టీ 170.90 పాయింట్లు ఎగబాకి 25,966.05 వద్ద ముగిసింది. వాణిజ్య ఒప్పందాలపై అమెరికా–చైనా దేశాల మధ్య జరుగుతున్న చర్చలు కొలిక్కివచ్చే అవకాశాలుండటం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను కుమ్మరించడం మార్కెట్లలో జోష్ పెంచిందని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి.సూచీల్లో భారతీ ఎయిర్‌టెల్ షేరు 2.56 శాతం పెరిగి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు రిలయన్స్, ఎటర్నల్, ఎస్బీఐ, టాటా మోటర్స్, టాటా స్టీల్, యాక్సిస్ బ్యాంక్, పవర్‌గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐటీసీ, మారుతి, టీసీఎస్, ఎన్‌టీపీసీ, టెక్ మహీంద్రా, టైటాన్, ఏషియన్ పెయింట్స్, ఎల్‌అండ్‌టీ, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి.కానీ, కొటక్ బ్యాంక్, బీఈఎల్, ఇన్ఫోసిస్, అదానీపోర్ట్స్, మహీంద్రాఅండ్ మహీంద్రా, సన్‌ఫార్మా షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా టెలికాం రంగ షేరు అత్యధికంగా 2.37 శాతం ఎగబాకింది. దీంతోపాటు ఆయిల్ అండ్ గ్యాస్ 1.50 శాతం, ఎనర్జీ 1.44 శాతం, రియల్టీ 1.42 శాతం, టెక్నాలజీ, కమోడిటీస్, సర్వీసెస్ రంగ షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, హెల్త్‌కేర్ షేర్లు నష్టపోయాయి.

# దేశంలో డిజిటల్ పేమెంట్స్ హవా.. 99.7 శాతం ఆన్‌లైన్ చెల్లింపులే




గత ఏడాది దేశంలో జరిగిన పేమెంట్ లావాదేవీల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గురువారం వెల్లడించింది. డిజిటల్ ఇండియాగత ఏడాది లావాదేవీల వివరాలను వెల్లడించిన ఆర్బీఐఈ ఏడాది ప్రథమార్ధంలోనూ కొనసాగిన గత ఏడాది దేశంలో జరిగిన పేమెంట్ లావాదేవీల వివరాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గురువారం వెల్లడించింది. 2024లో జరిగిన చెల్లింపుల్లో 99.7 శాతం లావాదేవీలు నెఫ్ట్, ఐఎంపీఎస్, ఆర్టీజీఎస్, నాచ్, డెబిట్-క్రెడిట్ కార్డులు, యూపీఐ, ఇతర ప్రీ-పెయిడ్ పేమెంట్ సాధనాల వంటి డిజిటల్ పేమెంవేదికల ద్వారానే జరిగినట్టు తెలియజేసింది. మొత్తం లావాదేవీల విలువలో వీటన్నిటి వాటా 97.5 శాతంగా ఉన్నట్టు సెంట్రల్ బ్యాంక్ వివరించింది. చెక్కుల రూపంలో జరిగిన చెల్లింపుల విలువ 2.3 శాతంగా ఉన్నట్టు పేర్కొన్నది. దీంతో నగదు లావాదేవీల విలువ కేవలం 0.2 శాతానికే పరిమితమైనట్టు తేలింది.ఈ ఏడాదిలోనూ..అర్ధ వార్షిక పేమెంట్ సిస్టమ్ రిపోర్ట్–జూన్ 2025 పేరిట ఆర్బీఐ విడుదల చేసిన తాజా నివేదికలో ఈ ఏడాది ప్రథమార్ధం (జనవరి–జూన్)లోనూ డిజిటల్ పేమెంట్స్‌దే హవా కొనసాగినట్టు రుజువైంది.ఇక వీటిలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) వాటానే 85 శాతం (10,637 కోట్లు)గా ఉండటంగమనార్హం. అయితేమొత్తంలావాదేవీల విలువలోవీటివాటా9శాతమే (రూ.143.3 లక్షల కోట్లు). గత ఏడాది ఇవి వరుసగా17,221కోట్లు, రూ.246.8 లక్షల కోట్లుగా ఉన్నాయి. 2019లో రూ.18.4 లక్షల కోట్ల విలువైన 1,079 కోట్ల లావాదేవీలు జరిగాయి. కాగా, రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ (ఆర్టీజీఎస్) సిస్టమ్ ద్వారా జరిగిన చెల్లింపుల విలువ అత్యధికంగా 69 (రూ.1,079.2 లక్షల కోట్లు) శాతంగా ఉన్నది. అయినప్పటికీ లావాదేవీల సంఖ్య 0.1 శాతం (16.1 కోట్లు) మాత్రమే. దీంతో భారీ లావాదేవీలకు ఆర్టీజీఎస్‌నే అంతా ఎంచుకుంటున్నట్టు స్పష్టమవుతున్నది. చిన్న పేమెంట్స్ అన్నీ యూపీఐ ద్వారానే ఎక్కువగా జరుగుతుండటంతో సంఖ్యాపరంగా లావాదేవీల్లో ఇవే ఎక్కువగా కనిపిస్తున్నాయని ఆర్బీఐ వర్గాలు చెప్తున్నాయి. ఇదిలావుంటే నిరుడు లావాదేవీల్లో ఆర్టీజీఎస్‌వి 29.5 కోట్లుగా ఉన్నాయి. వీటి విలువ రూ.1,938.2 లక్షల కోట్లు. 2019లో ఇవి వరుసగా 14.8 కోట్లు, రూ.1,388.7 లక్షల కోట్లుగా ఉన్నాయి.నెఫ్ట్‌కు పెరిగిన ఆదరణ2019 నుంచి 2024 వరకు గమనిస్తే.. నెఫ్ట్ లావాదేవీలు సంఖ్యాపరంగా మూడింతలకుపైగా ఎగబాకాయి. 262.2 కోట్ల నుంచి 926.8 కోట్లకు చేరాయి. విలువ కూడా రూ.232.9 లక్షల కోట్ల నుంచి రూ.432.8 లక్షల కోట్లకు పెరిగింది. ఈ ఏడాది జనవరి–జూన్‌లో రూ.237 లక్షల కోట్ల విలువైన 490.5 కోట్ల లావాదేవీలు జరిగాయి. క్రెడిట్ కార్డు లావాదేవీలు నిరుడు 447.2 కోట్లుగా ఉన్నాయి. విలువ రూ.20.4 లక్షల కోట్లు. 2019లో ఇవి వరుసగా 208.7 కోట్లు, రూ.7.1 లక్షల కోట్లే. ఈ ఏడాది ప్రథమార్ధంలో రూ.11.1 లక్షల కోట్ల విలువైన 266.3 కోట్ల లావాదేవీలు జరిగాయి.గత ఏడాది చెక్కుల ద్వారా జరిగిన లావాదేవీల విలువ రూ.2,830 లక్షల కోట్లు. 20,849కోట్ల లావాదేవీలు జరిగాయి.2019లో రూ.1,775 లక్షల కోట్లుగా, 3,248 కోట్ల లావాదేవీలుగా ఉన్నాయి.2025 జనవరి–జూన్‌లో చెక్కుల రూపంలో జరిగిన 12,549 కోట్ల లావాదేవీల విలువ రూ.1,572 లక్షల కోట్లు.2019 పేమెంట్స్‌లో 96.7 శాతం లావాదేవీలు డిజిటల్ పేమెంట్సే. చెల్లింపుల విలువలో 95.5 శాతంగా ఉన్నాయి.2024లో ఇవి వరుసగా 99.7 శాతంగా, 97.5 శాతంగా ఉన్నాయి.2025 జనవరి–జూన్‌లో నమోదైన లావాదేవీల్లో 99.8% డిజిటల్ పేమెంట్సే. విలువలో వీటి వాటా 97.7 శాతం.2019 నుంచి తగ్గుముఖం పడుతున్న డెబిట్ కార్డుల ద్వారా జరిగే లావాదేవీలు. బ్యాంకులు, ఏటీఎంలలో నగదు ఉపసంహరణలకు మాత్రమే వినియోగం.పెరుగుతున్న క్రెడిట్ కార్డు లావాదేవీలు.ఆన్‌లైన్‌లోవిశేషంగావాడుతున్నవినియోగ దారులు. క్రెడిట్ కార్డు లావాదేవీల్లో కొనసాగుతున్న ప్రైవేట్ రంగ బ్యాంకుల హవా. కో–బ్రాండెడ్ ఆఫర్లతో కస్టమర్లను ఆకట్టుకుంటున్న సంస్థలు.ఈ ఏడాది జూన్ నాటికి 10 లక్షల కార్డులను జారీ చేసిన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు.అందరికీ యూటీఐ తప్పనిసరివచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి ఫారిన్ కరెన్సీ డెరివేటివ్‌లు, రూపీ వడ్డీరేటు కోసం ఓవర్–ది–కౌంటర్ (ఓటీసీ) మార్కెట్లలో అన్ని లావాదేవీలకు యూనిక్ ట్రాన్సాక్షన్ ఐడెంటిఫైయర్ (యూటీఐ)ను తప్పనిసరి చేయాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. ఈ మేరకు గురువారం 'యూటీఐ ఫర్ ఓటీసీ డెరివేటివ్ ట్రాన్సాక్షన్స్ ఇన్ ఇండియా'పై ఓ డ్రాఫ్ట్ సర్క్యులర్‌ను విడుదల చేసింది. ఓటీసీ డెరివేటివ్‌లు ఫైనాన్షియల్ డెరివేటివ్ కాంట్రాక్టులు. రెగ్యులేటెడ్ ఎక్స్ఛేంజీల్లో కాకుండా రెండు పార్టీల మధ్య నేరుగా ట్రేడ్ అవుతాయి. మరోవైపు నూతన సాంకేతిక పరిష్కారాల కోసం ఆర్బీఐ ఓ గ్లోబల్ హ్యాకథాన్‌ను ప్రారంభించింది.

# దిగొస్తున్న బంగారం ధరలు బంగారం ధరలు మరింత దిగొచ్చాయి.



అంతర్జాతీయ మార్కెట్లో పుత్తడికి డిమాండ్ పడిపోవడంతోపాటు అమెరికా–చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తత పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను సురక్షితమైన బంగారం నుంచి ఈక్విటీ మార్కెట్లలోకి తగ్గించడంతో వీటి ధరలు తగ్గుముఖం పట్టాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. రూ.1,23,280కి చేరుకున్న విలువబంగారం ధరలు మరింత దిగొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో పుత్తడికి డిమాండ్ పడిపోవడంతోపాటు అమెరికా–చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తత పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను సురక్షితమైన బంగారం నుంచి ఈక్విటీ మార్కెట్లలోకి తగ్గించడంతో వీటి ధరలు తగ్గుముఖం పట్టాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.700 తగ్గి రూ.1,25,900కి దిగొచ్చింది.శనివారం కూడా గోల్డ్ ధర రూ.1,000 తగ్గిన విషయం తెలిసిందే. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర అంతేస్థాయిలో దిగొచ్చి రూ.1,25,300గా నమోదైంది. ఇటు హైదరాబాద్‌లో 24 క్యారెట్ కలిగిన గోల్డ్ ధర రూ.2,340 తగ్గి రూ.1,23,280కి దిగొచ్చింది. అంతకుముందు ఇది రూ.1,25,620గా ఉన్నది. అలాగే 22 క్యారెట్ కలిగిన తులం బంగారం ధర రూ.2,150 తగ్గి రూ.1.13 లక్షలకు దిగొచ్చింది.భారీగా తగ్గిన వెండిపసిడితోపాటు వెండి ధరలు భారీగా తగ్గాయి. కిలో వెండి ఏకంగా రూ.4,250 తగ్గి రూ.1,51,250గా నమోదైంది. అంతకుముందు ఈ ధర రూ.1.55 లక్షలుగా ఉన్నది. వాణిజ్య ఒప్పందంపై కొలిక్కివచ్చే అవకాశాలున్నట్టు అమెరికా–చైనాలకు చెందిన ఉన్నతాధికారులు ప్రకటించడంతో గ్లోబల్ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు తగ్గుముఖం పట్టాయి. ఔన్స్ గోల్డ్ ధర ఏకంగా 100 డాలర్లు లేదా 2.40 శాతం తగ్గి 4,015.55 డాలర్లకు పరిమితమైంది.పెట్టుబడిదారులు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపడంతో ధరలు దిగొచ్చాయని, ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు కూడా భారీగా విత్‌డ్రా చేసుకోవడం సురక్షితమైన బంగారం నుంచి ఈక్విటీ మార్కెట్లలోకి తగ్గించడంతో వీటి ధరలు తగ్గుముఖం పట్టాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. రూ.1,23,280కి చేరుకున్న విలువబంగారం ధరలు మరింత దిగొచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో పుత్తడికి డిమాండ్ పడిపోవడంతోపాటు అమెరికా–చైనా దేశాల మధ్య వాణిజ్య ఉద్రిక్తత పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో పెట్టుబడిదారులు తమ ఇన్వెస్ట్‌మెంట్లను సురక్షితమైన బంగారం నుంచి ఈక్విటీ మార్కెట్లలోకి తగ్గించడంతో వీటి ధరలు తగ్గుముఖం పట్టాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో పదిగ్రాముల బంగారం ధర రూ.700 తగ్గి రూ.1,25,900కి దిగొచ్చింది.శనివారం కూడా గోల్డ్ ధర రూ.1,000 తగ్గిన విషయం తెలిసిందే. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర అంతేస్థాయిలో దిగొచ్చి రూ.1,25,300గా నమోదైంది. కూడా ధరలపై మరింత ఒత్తిడి పెంచిందని గాంధీ చెప్పారు. సమీప భవిష్యత్తు కాలంలో ఔన్స్ గోల్డ్ ధర 4 వేల డాలర్ల దిగువకు పడిపోనున్నదని ఆయన అంచనావేస్తున్నారు. అలాగే ఔన్స్ వెండి 2.03 శాతం తగ్గి 47.60 డాలర్ల వద్దకు పడిపోయింది.

# ఆన్‌లైన్ మోసాలను అరికట్టేందుకు.. మెటా కొత్త సెక్యూరిటీ ఫీచర్..!

సోషల్ మీడియా కంపెనీ మెటా ఆన్‌లైన్ మోసాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా కొత్తగా సెక్యూరిటీ ఫీచర్స్‌తో పాటు అవేర్నెస్ టూల్స్‌ను ప్రారంభించింది. లైన్ మోసాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా కొత్తగా సెక్యూరిటీ ఫీచర్స్‌తో పాటు అవేర్నెస్ టూల్స్‌ను ప్రారంభించింది. ప్రత్యేకంగా సైబర్ మోసాల బారి నుంచి వినియోగదారులను రక్షించడమే లక్ష్యంగా వీటిని తీసుకువచ్చింది. చూజర్లు ఇప్పుడు వాట్సాప్‌లో తెలియని వ్యక్తితో తమ స్క్రీన్‌ను షేర్ చేసిన సమయంలో వార్నింగ్ మెస్సేజ్ వస్తుందని మెటా కంపెనీ పేర్కొంది. చాలా మంది స్కామర్స్ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు వంటి సున్నితమైన సమాచారాన్ని తస్కరిస్తారని కంపెనీ చెబుతున్నది. ఈ కొత్త టూల్ అనుమానాస్పద కార్యకలాపాల గురించి యూజర్లకు హెచ్చరికలు చేస్తుంది. మెసెంజర్‌లో ఏఐ ఆధారిత స్కామ్ డిటెక్షన్ సిస్టమ్ ప్రస్తుతం మెటా పరీక్షిస్తోంది. అనుమానాస్పద మెస్సేజ్‌లు వస్తే.. యూజర్‌ను హెచ్చరిస్తుంది.అవసరమైతే చాట్‌ను ఏఐ స్కానింగ్ కోసం పంపే అవకాశం ఉంటుంది. అదనంగా, పాస్‌కీస్ ఫీచర్‌ను ఫేస్‌బుక్, మెసెంజర్, వాట్సాప్‌లకు సైతం జోడించొచ్చు. దాంతో యూజర్ల ఫింగర్‌ప్రింట్, ఫేస్, పిన్ ఐడీలను భద్రంగా ఉంచుకోవచ్చు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలోని 'సెక్యూరిటీ చెకప్' ఫీచర్ ఇప్పుడు యూజర్ల తమ అకౌంట్ సెక్యూరిటీ సెట్టింగ్స్‌నుసమీక్షించుకోవడానికి అనుమతిస్తుంది మెటా పేర్కొంటున్నది. వాట్సాప్‌లో 'ప్రైవసీ చెకప్' యూజర్లు వారిని గ్రూప్‌లకు ఎవరు చేర్పించాలో నిర్ణయించడంలోనూ సహాయ పడుతుంది. ఈ ఏడాది ప్రథమార్ధంలో మయన్మార్, లావోస్, కంబోడియా, యూఏఈ, ఫిలిప్పీన్స్ వంటి దేశాల నుంచి పనిచేస్తున్న ఎనిమిది మిలియన్లకుపైగా స్కామ్ అకౌంటర్లను బ్లాక్ చేసినట్లు మెటా వెల్లడించింది. కస్టమర్ సపోర్ట్ పేరుతో ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్న 21వేలకుపైగా ఫేక్ పేజీలు, అకౌంట్లను తొలగించామని చెప్పింది.




# పుదుచ్చేరిలో ఒలెక్ట్రా బస్సులు




పుదుచ్చేరిలోనూ ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. కంపెనీకి చెందిన 25 బస్సులను పుదుచ్చేరి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ సోమవారం అందుబాటులోకి తీసుకొచ్చింది. పుదుచ్చేరిలోనూ ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. కంపెనీకి చెందిన 25 బస్సులను పుదుచ్చేరి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ సోమవారం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ బస్సు సర్వీసులను లెఫ్ట్‌నెంట్ గవర్నర్ కైలాసనాథన్ ప్రారంభించారు.ఈ బస్సులను 12 సంవత్సరాలపాటు నడిపించడంతోపాటు మెయింటెనెన్స్ చేయనున్నది. దీంతో దేశంలో 440 మిలియన్ కిలోమీటర్లు ప్రయాణించినట్టు అయింది.

# అగ్రరాజ్యం అమెరికాకు షాక్.. హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ర్యాంకింగ్స్‌లో 12వ స్థానానికి..!




అగ్రరాజ్యం అమెరికాకు షాక్ తగిలింది. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితా నుంచి పడిపోయింది. 20 సంవత్సరాల తర్వాత తొలిసారిగా యూఎస్ పాస్‌పోర్ట్ టాప్–10 నుంచి దిగజారింది. హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ఆధారంగా విడుదలైన తాజా ర్యాంకింగ్స్‌లో అమెరికా 12వ స్థానానికి పడిపోయింది. అగ్రరాజ్యం అమెరికాకు షాక్ తగిలింది. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితా నుంచి పడిపోయింది. 20 సంవత్సరాల తర్వాత తొలిసారిగా యూఎస్ పాస్‌పోర్ట్ టాప్–10 నుంచి దిగజారింది. హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ ఆధారంగా విడుదలైన తాజా ర్యాంకింగ్స్‌లో అమెరికా 12వ స్థానానికి పడిపోయింది. ప్రస్తుతం, మలేషియాతో కలిసి యూఎస్ 12వ స్థానంలో నిలిచింది. అమెరికా పాస్‌పోర్ట్ హోల్డర్లు ఇప్పుడు కేవలం 180 దేశాలకు మాత్రమే వీసా లేకుండా ప్రయాణం చేసే అవకాశం ఉంటుంది. ఇక, ఈ జాబితాలో సింగపూర్ అగ్రస్థానంలో నిలిచింది. సింగపూర్ పాస్‌పోర్ట్‌తో 193 దేశాలకు వీసా లేకుండా వెళ్లవచ్చు. ఆ తర్వాత దక్షిణ కొరియా (190), జపాన్ (189) ఉన్నాయి. అమెరికా ర్యాంక్ పడిపోవడానికి చాలా కారణాలే ఉన్నాయి. ఈ ఏడాది బ్రెజిల్ తన వీసా రహిత ప్రవేశం రద్దు చేసింది. అలాగే, చైనా కూడా వీసా అవసరం లేని దేశాల జాబితాలో యూఎస్‌ను చేర్చలేదు.మయన్మార్, పపువా న్యూగినియా వంటి దేశాలు సైతం ఆంక్షలు విధించాయి. తాజాగా వియత్నాం, సోమాలియా కూడా అమెరికా పౌరులకు వీసా నిబంధనలను కఠినం చేశాయి. ఈ విషయంలో యూకే కూడా ఏ మాత్రం భిన్నంగా లేదు. గతంలో టాప్‌లో ఉన్న బ్రిటన్, ఇప్పుడు ఎనిమిదో స్థానానికి పడిపోయింది. ఇంకా, హెన్లీ ఓపెన్‌నెస్ ఇండెక్స్ ప్రకారం, ఇతర దేశాల పౌరులను ఆహ్వానించడంలో అమెరికా వెనుకబడి పోయింది. ఇప్పటి వరకు, అమెరికా పౌరులకు 180 దేశాలు వీసా లేకుండా ప్రయాణ సౌకర్యం ఉండగా.. అమెరికా మాత్రం కేవలం 46 దేశాల పౌరులను మాత్రమే వీసా లేకుండా అనుమతిస్తోంది. అందువల్ల ఈ జాబితాలో అమెరికా 77వ స్థానంలో నిలిచింది. చైనా ఈ విషయంలో ముందుకు దూసుకెళ్లే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. గత 10 సంవత్సరాల్లో చైనా తన పాస్‌పోర్ట్ ర్యాంకును 94 నుంచి 64కు మెరుగుపరచుకుంది. చైనా ఇప్పుడు 76 దేశాల పౌరులకు వీసా రహిత ప్రవేశం కల్పిస్తూ, ఓపెన్‌నెస్ ఇండెక్స్‌లో 65వ స్థానంలో నిలిచి.. అమెరికాను అధిగమించింది.



# నయనతారకు మరో ఆఫర్!



నందమూరి బాలయ్య ఏడాదికి రెండు సినిమాలు చేసుకుంటూ ముందుకు దూసుకు వెళ్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం అఖండ 2 సినిమాతో ఫుల్ బిజీగా ఉన్న నందమూరి బాలయ్య, మరో నెలలో కొత్త సినిమా ప్రారంభించనున్నారు.గోపీచంద్ మలినేనితో మరో సినిమా తీసేందుకు బాలయ్య సిద్ధమయ్యారు. 111 అనే వర్కింగ్ టైటిల్ తో వస్తున్న ఈ సినిమా నవంబర్ ఏడో తేదీన పూజా కార్యక్రమాలతో షూటింగ్ ప్రారంభించుకోబోతున్నట్లు టాక్. ఇప్పటికే బాలయ్య–గోపీచంద్ మలినేని కాంబినేషన్ లో వీరసింహారెడ్డి సినిమా వచ్చి సక్సెస్ అయింది. దీంతో మరోసారి గోపీచంద్ కు ఛాన్స్ ఇచ్చాడు నందమూరి బాలయ్య. ఇక ఈసారి మాస్ యాక్షన్ అంశాలతో పాటు రెండు కాలాలకు సంబంధించిన హిస్టారికల్ కథను గోపీచంద్ మలినేని సిద్ధం చేశాడట. టైం ట్రావెల్ లాంటి కథ అని చెబుతున్నారు. ఇందులో కూడా నందమూరి బాలయ్య డబుల్ రోల్ లో కనిపించే ఛాన్సులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో ఈ సినిమా నుంచి మరో గాసిప్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఈ మూవీలో నయనతార హీరోయిన్ గా ఫైనల్ అయినట్లు చెబుతున్నారు. ఇప్పటికే బాలయ్యతో నయనతార చాలా అనే సినిమాలు తీశారు. హిస్టారికల్ కథ కావడంతో బాలయ్య సరసన నయనతార అయితేనే కరెక్ట్ గా ఉంటుందని గోపీచంద్ ఈ నిర్ణయం తీసుకున్నాడట. రెమ్యూనరేషన్ ఎంతైనా ఇచ్చేందుకు చిత్ర బృందం సిద్ధం అయిందని టాక్ వినిపిస్తోంది.

# సూర్య-46 మూవీలోకి స్టార్ బ్యూటీ ఎంట్రీ

స్టార్ హీరో సూర్య, డైరెక్టర్ ఆర్.జే. బాలాజీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ మూవీ ‘కరుప్పు’. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. ఇక దీంతో పాటు తెలుగులో వెంకీ అట్లూరి దర్శకత్వంలో మరో మూవీ చేయబోతున్న విషయం తెలిసిందే. ‘సూర్య–46’అనే వర్కింట్ టైటిల్‌తో రూపొందుతోన్న ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. వచ్చే ఏడాది షూటింగ్ స్టార్ట్ కాబోతున్న ఈ చిత్రంలో తాజాగా ఓ స్టార్ బ్యూటీ కూడా యాడ్ అయినట్లు ఇచ్చారు మేకర్స్. ఇందులో రవీన్ టండన్ కూడా భాగం కాబోతున్నట్లు తెలుపుతూ.. ‘ఎవర్ గ్రీన్ రవీన్ టండన్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. ాబతీఅఝ46 లోకి మిమ్మల్ని చేర్చుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. మీతో ముందు ముందు ఉండబోయే అద్భుతమైన ప్రయాణం కోసం వేచి చూస్తున్నాము’ అని తెలిపారు.



# పరిచయం నుంచి పరిణయం వరకు..

విష్ణు విశాల్ నటిస్తున్న ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ‘ఆర్యన్’. ప్రవీణ్ కె దర్శకత్వంలో విష్ణు విశాల్ స్టూడియోజ్, శుభ్రా, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన టీజర్, ట్రైలర్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. ఫస్ట్ సింగిల్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యింది. ఇప్పుడు మేకర్స్ ‘పరిచయమే..’ సాంగ్ రిలీజ్. జిబ్రాన్ ఈ సాంగ్‌ని బ్యూటీఫుల్ లవ్ మెలోడీగా కంపోజ్ చేశారు. సామ్రాట్ అందించిన లిరిక్స్ అందర్నీ అలరిస్తున్నాయి. జిబ్రాన్, అభివి, భృత్త వోకల్స్ లవ్లీ ఫీల్‌ని యాడ్ చేశాయి. ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ జర్నీ హత్తుకునేలా ఉంది. సెల్వరాఘవన్, శ్రద్ధా శ్రీనాథ్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. సాయి రోనక్, తారక్ పొన్నప్ప, మాల పార్వతి, అవినాష్, అభిషేక్ జోసెఫ్ జార్జ్ సహాయక పాత్రల్లో నటిస్తున్నారు. విష్ణు విశాల్ ‘ఎఫ్ఐఆర్’ చిత్రానికి దర్శకత్వం వహించిన మను ఆనంద్ ఈ చిత్రానికి సహ రచయితగా పనిచేశారు. ‘ఆర్యన్’ ఈనెల 31న విడుదల కానుంది.



# ఇంటిమేట్ సీన్స్.. అలాంటి రోల్స్‌కు నో

## ధన్య బాలకృష్ణన్

తెలుగులో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ధన్య బాలకృష్ణన్ హీరోయిన్‌గా మాత్రమే కాదు.. క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా పలు డిఫరెంట్ రోల్స్‌తో అభిమానులను మెప్పించింది. ప్రస్తుతం ధన్య హీరోయిన్‌గా కృష్ణ లీల అనే మూవీతో ప్రేక్షకుల ముందుకు రానుంది. దేవన్ హీరోగా వస్తోన్న ఈ మూవీ ట్రైలర్ రిలీజైంది. ఈ సందర్భంగా ఈవెంట్‌కు హాజరైన ధన్య బాలకృష్ణన్ తన కెరీర్, అవకాశాలపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. తన కెరీర్ ప్రారంభంలో చాలా ఫీలయ్యేదాన్ని ధన్య బాలకృష్ణన్ తెలిపింది. నేను తీసుకున్న కొన్ని నిర్ణయాల వల్ల చాలా అవకాశాలు కోల్పోయానని పేర్కొంది. గ్లామరస్ రోల్స్‌కు నేను పెట్టుకున్న నిబంధనలే కారణమని తెలిపింది. ఇంటిమేట్ సీన్స్ చేయాల్సిన రోల్స్ ఉంటే కూడా నో చెప్పేదాన్ని అని వెల్లడించింది. ఒక మధ్య తరగతి కుటుంబం నుంచి వచ్చి ఇండస్ట్రీలో ఈ స్థాయిలో ఉన్నానంటే చాలా గర్వంగా ఉందన్నారు. చిన్న చిన్న పాత్రలు చేస్తూ నాకు హీరోయిన్ ఛాన్సులు వచ్చాయంటే నా సక్సెస్ కారణమన్నారు. నా ఫ్యామిలీని ఒప్పించి మరి ఇండస్ట్రీలోకి వచ్చానని ధన్య బాలకృష్ణన్ వెల్లడించారు. కాగా.. ధన్య బాలకృష్ణన్ తాజాగా నటించిన చిత్రం కృష్ణ లీల. దేవన్ స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తిరిగొచ్చిన కాలం.. అనేది ఈ మూవీకి ట్యాగ్‌లైన్. ఈ సినిమాను మహాసేన్ విజువల్స్ బ్యానర్‌లో జ్యోత్స్న నిర్మిస్తున్నారు.



# తొలి భారతీయ సూపర్ షీ సినిమా

”శుక్ర’, ‘మాటరాని మౌనమిది’, ‘ఏ మాస్టర్ పీస్’ వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ దృష్టిని ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ ‘కిల్లర్’ అనే సై-ఫై యాక్షన్ థ్రిల్లర్ మూవీని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో ఆయన హీరోగా నటిస్తుండటం విశేషం. జ్యోతి పూర్వజ్ హీరోయిన్‌గా కనిపించనున్న ఈ చిత్రంలో విశాల్ రాజ్, దశరథ, చందూ, గౌతమ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఉర్వీష్ పూర్వజ్ సమర్పణలో ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థతో కలిసి థింక్ సినిమా బ్యానర్ పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పూర్వాజ్ ప్రజయ్ కామత్, ఎ.పద్మనాభరెడ్డి కొలాబ్రేషన్‌లో నిర్మాణమవుతున్న రెండవ చిత్రమిది. ఆదివారం ఈ మూవీ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు తుది దశకు చేరుకుంటున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇండియా ఫస్ట్ సూపర్ షీ మూవీగా ప్రేక్షకుల్లో ఆసక్తి రేపుతోంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ చేసిన గ్లింప్స్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్, సూపర్ హీరో..ఇలాంటి ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఆద్యంతం ఆసక్తికరంగా రూపొందుతోంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332